మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 113 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | బుధవారం 23 ఏప్రిల్ 2025 | వెల : 2-00



మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com


## జమ్మూకాశ్మీర్‌లో..

# ఉగ్రదాడి



### 28 మంది పర్యాటకులు మృతి

### మరో 12 మందికి తీవ్ర గాయాలు

**స్వర్ణసాగరం శ్రీనగర్**

జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించేశామంటూ కేంద్రంలోని మోడీ సర్కార్ గొప్పలు చెప్పుకుంటున్న నేపథ్యంలో ఉగ్రవాదులు పెట్రేగిపోయారు. కాశ్మీరంలో శాంతి సమీరాలు వీయడం లేదని, అక్కడి ప్రజానీకం ఇంకా తుపాకీ నీడనే బిక్కుబిక్కుమంటున్నారని స్పష్టమైంది. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంకు సమీపంలోని బైసరన్ వ్యాలీ ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు దాడులకు తెగబడ్డారు. ఈ దాడుల్లో 28 మంది మరణించారు. మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉందని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు చెప్పారు. బాధితులంతా కర్ణాటక, ఒడిషా రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు. క్షతగాత్రుల్ని దక్షిణ కాశ్మీర్‌లోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. అనంత్‌నాగ్ ఆసుపత్రికి నలుగుర్ని తరలించగా, వీరిలో ఒకరి పరిస్థితి తీవ్రంగా ఉండటంతో శ్రీనగర్‌కు తరలించారు. ఇటీవల కాలంలో జమ్మూకాశ్మీర్‌లో ఇదే అతిపెద్ద దాడి. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్‌లోని గడ్డి మైదానాలు పర్యాటకంగా ప్రసిద్ధి చెందాయి. ఇక్కడ పర్యాటకుల్ని కేవలం నడవడానికి, లేదా రైడింగ్‌కు మాత్రమే అనుమతిస్తారు. మంగళవారం మైదానంలో ఉన్న పర్యాటకులపై మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో సమీప అటవీప్రాంతం నుంచి వచ్చిన ఉగ్రవాదుల గుంపు పర్యాటకులపై విచక్షణారాహిత్యంగా కాల్పులకు తెగబడ్డారు. సైనికుల దుస్తుల్లో వచ్చిన సాయుధులు ఒక్కసారిగా కాల్పులు జరపడంతో పర్యాటకులకు తప్పించుకునే అవకాశం కూడా కలగలేదు. ప్రత్యక్షసాక్షుల ప్రకారం.. పర్యాటకులపై అత్యంత సమీపం నుంచి ఉగ్ర వాదులు కాల్పులు జరిపారు. దీంతో అనేక మందికి గాయాలయ్యాయి. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమై భద్రతా బలగాలు అక్కడకు చేరుకున్నాయి. ఉగ్రవాదుల్ని అడ్డుకున్నాయి. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించాయి. దాడి ఘటన తెలియగానే జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి పహల్గాంకు బయలుదేరి వెళ్లారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే యూసుఫ్ తరిగామి ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**రాష్ట్రపతి, ప్రధాని తదితరుల దిగ్భ్రాంతి**

జమ్ముకాశ్మీర్‌లో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సిపిఎం తదితరులు దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. దాడిని క్రూరమైన, అమానీయ చర్యగా పేర్కొన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ఖండించాలని తెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకరమైనదని, క్షమించరానిదని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. విదేశీ పర్యటనలో ఉన్న మోడీ సోషల్ మీడియాలో స్పందించారు. ఉగ్రదాడిని ఖండిస్తూ, ఈ దారుణమైన చర్య వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెడతామని ప్రకటించారు. ఈ దారుణ ఘటనపై కేంద్ర మంత్రి హెూం మంత్రి అమిత్‌షాతో ఫోన్‌లో మాట్లాడి మోడీ వివరాలు తెలుసుకున్నారు.

## జత్వానీ కేసులో..

# పీఎస్సార్ అరెస్టు



- హైదరాబాద్‌లో వియ్యంకుడి
- ఇంట్లో ఉండగా అదుపులోకి
- ఫామ్‌హౌసలో సోదాలు..
- పలు పత్రాలు స్వాధీనం
- అరెస్టుచేసి బెజవాడకు తరలింపు
- సీఐడీ కార్యాలయంలో విచారణ
- నేటి ఉదయం కోర్టులో హాజరు

**అమరావతి**

ముంబై నటి కాదంబరి జత్వానీ అక్రమ అరెస్టు... ఆమె కుటుంబ సభ్యులకు వేధింపులు, బెదిరింపుల కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారి, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులును సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఐపీఎస్ అధికారులు పీఎస్సార్, కాంతిరాణా తాతా, విశాల్ గున్నీలపై ఇప్పటికే సస్పెన్షన్ వేటుపడింది. కాంతి రాణా, విశాల్ గున్నీ హైకోర్టును ఆశ్రయించి అరెస్టు నుంచి రక్షణ పొందారు. ఈ కేసులో ఏ2గా ఉన్న పీఎస్సార్ మాత్రం, 'డీజీ స్థాయిలో ఉన్న నన్ను ఎవరూ టచ్ చేయలేరు' అన్నట్లుగా ధీమాగా ఉండిపోయారు. కానీ... సీఐడీ అధికారులు అనూహ్యంగా ఝలక్ ఇచ్చారు.మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో ఆయనను అరెస్టు చేశారు. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం... హైదరాబాద్ శివారులోని మొయినాబాద్ మండలం అమడాపూర్‌లో ఐదేళ్ల కిందట పీఎస్సార్ ఆంజనేయులు 2.20 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. అందులోనే ఫామ్‌హౌస్ నిర్మించుకుని అక్కడే నివసిస్తున్నారు. పీఎస్సార్ కోసం సోమవారం సాయంత్రమే సీఐడీ బృందాలు విజయవాడ నుంచి బయలుదేరి వెళ్లాయి. అయితే... పోలీసులు చేరుకునే సమయానికి ఆయన ఫామ్‌హౌసలో లేరు. హైదరాబాద్ నగరంలోని కుందన్‌బాగ్‌లో ఉన్న వియ్యంకుడి ఇంటికి చేరుకున్నారు. దీంతో సీఐడీ అధికారులు మంగళవారం ఉదయం అక్కడికే వెళ్లి పీఎస్సార్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆయనను అక్కడి నుంచి మొయినాబాద్ ఫార్మ్ హౌస్‌కు తీసుకెళ్లి... సోదాలు నిర్వహించారు. అక్కడ కొన్ని పత్రాలు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పీఎస్సార్‌ను అరెస్టు చేస్తున్నట్లు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఉదయం 8 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి... – మిగతా3లో



## మొదటిసారి ఇలాంటి

# దుర్మార్గాలు చూస్తున్నా

- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి
- కూటమి పాలనలో వ్యవస్థలన్నీ దిగజారుస్తున్నారు
- దుష్ట సంప్రదాయాలకు తెర లేపుతున్నారు
- ప్రజా సమస్యలు, అన్యాయాలు, అక్రమాలు, అవినీతి ప్రజల్లోకి వెళ్లకుండా డైవర్షన్ చేస్తున్నారు
- సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులును అరెస్ట్ చేయడం కూటమి కక్ష రాజకీయాలకు పరాకాష్ట.

**స్వర్ణసాగరం గుంటూరు**

రాష్ట్రంలో కూటమి పాలనలో వ్యవస్థలన్నీ దిగజారుస్తున్నారని.. దుష్ట సంప్రదాయాలకు తెర లేపుతున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తాడేపల్లి - మిగతా3లో

## కేంద్ర మంత్రులతో

# సీఎం చంద్రబాబు భేటీ



**స్వర్ణసాగరం దిల్లీ**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం దిల్లీలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్‌పాటిల్‌తో పాటు పలువురి మంత్రులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన విజయసాయిరెడ్డి ఇటీవల పదవికి రాజీనామా చేయడంతో ఆ స్థానం భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. అభ్యర్థి ఎంపిక విషయమై సీఎం చంద్రబాబు హెూం మంత్రితో చర్చించినట్లు సమాచారం. అయితే ఆ సీటు బీజేపీకి కేటాయించాలని అమిత్ షా కోరినట్లు సమాచారం. ఇక మిగతా మంత్రుల వద్ద పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై చర్చించారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయల్‌లతోనూ సీఎం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తెలుగుదేశం పార్టీ ఎంపీలు పాల్గొన్నారు.



### ఉగ్రవాదుల దష్టపన్నాగం ఎన్నటికీ నెరవేరదు

- హవల్గాం ఉగ్రదాడిపై మోదీ
- ఉగ్రవాదంపై పోరాటానికి భారత్ కృతనిశ్చయాన్ని ఇలాంటి దుష్టశక్తుల పన్నాగాలు నీరుగార్చలేవని
- ఈ దురాగతానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతామని, ఎవరినీ విడిచిపెట్టే ప్రసకే లేదు

## తెదేపా నేతలపై వేధింపులకు సీఐడీని వినియోగించిన జగన్

- వైకాపా అధికారంలో ఉన్న సమయంలో తప్పుడు పనులు చేయడం వల్లే అధికారులు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారు.
- "మేం చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నాం
- అప్పుడు మాపై కేసులు నమోదయ్యాయి
- మా వల్ల ఏ అధికారీ ఇబ్బంది పడిన పరిస్థితి లేదు.



**స్వర్ణసాగరం విజయవాడ**

తెదేపా హయాంలో ఏ అధికారీ ఇబ్బంది పడలేదని ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో తప్పుడు పనులు చేయడం వల్లే అధికారులు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టు నేపథ్యంలో విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. "మేం చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నాం. అప్పుడు మాపై కేసులు - మిగతా3లో



### జమ్మూకశ్మీర్ ఉగ్రదాడిలో 20మంది మృతి

- పదిమందికిపై టూరిస్ట్‌లకు బుల్లెట్ గాయాలయ్యాయి
- గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది
- సమ్మర్ సీజన్ కావడంతో మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొనే పహల్గాంలోని బైసరీన్ వ్యాలీ ప్రాంతాన్ని చూసేందుకు పర్యాటకులు పోటెత్తారు

## రాజ్ కసిరెడ్డికి రిమాండ్

- విజయవాడ జైలుకు తరలింపు..
- హెూరాహెూరీగా వాదనల
- మద్యం దోపిడీ కోట్లు 3200
- దోచుకునేందుకే పాలసీ మార్చారు
- ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టారు
- రాజ్ కసిరెడ్డి రిమాండ్ రిపోర్టులో 'సిట్'



**స్వర్ణసాగరం విజయవాడ**

లిక్కర్ స్కామ్ సూత్రధారి రాజ్ కసిరెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు 15 రోజులు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఆయనను పోలీసులు విజయవాడ జైలుకు తరలించారు. సిట్ అధికారులు రాజ్ కసిరెడ్డికి మంగళవారం సాయంత్రం ప్రభుత్వ వైద్యశాలలో వైద్య పరీక్షలు నిర్వహించి... ఏసీబీ కోర్టు జడ్జి భాస్కర్‌రావు ముందు హాజరు పరిచారు. సిట్ తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్యాణి వాదనలు వినిపించారు. "రాజ్ కసిరెడ్డి ప్రతినెలా రూ.50 కోట్ల నుంచి 60 కోట్లు ముడుపులు తీసుకునేలా మద్యం పాలసీ రూపొందించారు. - మిగతా3లో

# ట్రంప్ ఎఫెక్ట్... అమెరికాలో ఉద్యోగాలు ఫట్



**న్యూయార్క్ :** ఎవరు తవ్వుకున్న గోతిలో వారు పడతారు అనేది ఓ సామెత. కానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌చే పట్టిన చర్యలు చూస్తుంటే.. ఈ సామెత ఆ దేశానికి సరిగ్గా సరిపోయేలా ఉంది. ప్రపంచంలో అమెరికాను నంబర్ వన్‌గా నిలపాలనే ప్రయత్నంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ఆ దేశంలోని ప్రజలు, ఉద్యోగులు, కంపెనీలకే ముప్పుగా మారు తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాలు ప్రపంచ వాణిజ్య వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఆటోమోటివ్, భారీ వాహన తయారీ రంగాలను అనిశ్చితిలోకి నెట్టాయి. ఈ నేపథ్యంలో, స్వీడన్‌కు చెందిన ప్రముఖ వాహన తయారీ సంస్థ వోల్వో గ్రూప్ అమెరికాలోని తన మూడు కర్మాగారాల్లో 550 నుంచి 800 ఉద్యోగాలను తొలగించాలని నిర్ణయించింది. మార్కెట్ అనిశ్చితి, ట్రక్కుల డిమాండ్ తగ్గుదల, మరియు సుంకాల వల్ల పెరిగిన ఉత్పత్తి ఖర్చులు ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. వోల్వో గ్రూప్ ఈ ఉద్యోగ కోతలు అమెరికాలోని మూడు కీలక కర్మాగారాలను ప్రభావితం చేయనున్నాయి.

**పెన్సిల్వేనియా, మకుంగీ:** మాక్ ట్రక్స్ ప్లాంట్‌లో ఉద్యోగులు. వర్జీనియా, డబ్లిన్: వోల్వో సంస్థ యొక్క తయారీ యూనిట్. మేరీల్యాండ్, హేగర్స్?టన్: వోల్వో యొక్క మరో తయారీ సైట్. ఈ కర్మాగారాలు భారీ?డ్యూటీ ట్రక్కులు మరియు సంబంధిత ఆటోమోటివ్ ఉత్పత్తుల తయారీలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, సుంకాల వల్ల పెరిగిన ముడి పదార్థాల ధరలు మరియు తగ్గిన ఫ్రైట్ డిమాండ్ ఈ యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నాయి.ట్రంప్ పరిపాలన విధించిన సుంకాలు ప్రపంచ సరఫరా గొలుసులను అస్తవ్యస్తం చేశాయి. ఉక్కు, అల్యూమినియం వంటి ముడి పదార్థాలపై అధిక సుంకాలు వోల్వో వంటి సంస్థలకు తయారీ ఖర్చులను పెంచాయి. అదనంగా, సరుకు రవాణా రంగంలో డిమాండ్ తగ్గడం, ఆర్థిక అనిశ్చితి, సంభావ్య నియంత్రణ మార్పులు కంపెనీలను కఠిన నిర్ణయాలు తీసుకునేలా ఒత్తిడి చేస్తున్నాయి. వోల్వో గ్రూప్ ప్రతినిధి ఒకరు, 'ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఉత్పత్తిని సర్దుబాటు చేయడం, దీర్ఘకాల పోటీతత్వాన్ని కాపాడుకోవడం కోసం ఈ చర్యలు అవసరం' అని వెల్లడించారు.అమెరికా ట్రక్కింగ్ పరిశ్రమఇటీవలి సంవత్సరాల్లో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఫ్రైట్ రేట్లలో అస్థిరత, డిమాండ్ తగ్గుదల, సుంకాలతో పెరిగిన ఖర్చులు ఈ రంగంలోని సంస్థలను ఒత్తిడిలోకి నెట్టాయి. వోల్వో వంటి కంపెనీలు, ఉత్తర అమెరికాలో సుమారు 20 వేల మంది కార్మికులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. కానీ మార్కెట్ బలహీనత వల్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిశ్రమ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సుంకాలు దీర్ఘకాలంలో ఆటోమోటివ్ రంగంలో ఆవిష్కరణలను, పెట్టుబడులను కూడా ప్రభావితం చేయవచ్చు.వోల్వో గ్రూప్ ఉద్యోగ కోతలకు సంబంధించిన పూర్తి వివరాలను ఇంకా వెల్లడించనప్పటికీ, ప్రభావిత కార్మికులకు సెవరెన్స్ ప్యాకేజీలు, ఇతర ఆర్థిక సహాయం అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. కంపెనీ ఈ కఠిన నిర్ణయాన్ని కార్మికులపై ప్రభావాన్ని తగ్గించే విధంగా అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. అయినప్ప టికీ, ఈ తొలగింపులు స్థానిక ఆర్థిక వ్యవస్థలపై, ముఖ్యంగా పెన్సిల్వేనియా, వర్జీనియా, మరియు మేరీల్యాండ్‌లోని సమాజాలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ట్రంప్ సుంకాలు కేవలం వోల్వో గ్రూప్‌ను మాత్రమే కాకుండా, ఇతర అంతర్జాతీయ సంస్థలను కూడా ఒత్తిడిలోకి నెట్టాయి. ఈ సుంకాలు ప్రపంచ వాణిజ్యంలో అస్థిరతను పెంచడంతో పాటు, సరఫరా గొలుసులను దెబ్బతీశాయి. ఈ పరిస్థితి కొనసాగితే, ఇతర తయారీ సంస్థలు కూడా ఉత్పత్తి తగ్గింపు లేదా ఉద్యోగ కోతల వంటి చర్యలకు పాల్పడవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు

# 'మీరు విధులకు వెళ్లండి.. మీ జీతాలకు నేను గ్యారంటీ'




**కోల్ కతా:** పశ్చిమ బెంగాల్‌లో 2016 నుంచి పనిచేస్తున్న సుమారు 25 వేల మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది నియామకాలను రద్దు చేస్తూ ఈనెల తొలి వారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో వేల మంది రోడ్డున పడ్డారు. ఈ తీర్పును ఇప్పటికే ఖండించిన పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ.. మరోసారి ఉద్యోగాలు కోల్పోయిన వారికి భరోసా ఇచ్చారు. ' మీ ఉద్యోగాలకు, మీ జీతాలకు నేను గ్యారంటీ' అంటూ మద్దతుగా నిలిచారు. నిరసన చేపట్టిన టీచర్లను బుజ్జగించే యత్నం చేశారు. మిడ్నాపోర్ లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన మమతా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ' ఎవరు నిజాయితీ పరులు, ఎవరు కాదు అనే విషయంలో మీకు ఆందోళన వద్దు. ఉద్యోగం ఉందా.. జీతాలు సరైన సమయానికి పడుతున్నాయా లేదా అనే విషయం గురించే ఆలోచించండి. టీచర్ల నియామకాల్లో పారదర్శకత సంబంధించి జాబితాను ప్రభుత్వం. కోర్టులు పరిశీలిస్తాయి,. మీ ఉద్యోగాలకు నేను గ్యారంటీ. తిరిగి స్కూళ్లకు వెళ్లి మీ విధులు నిర్వర్తించండి. ఈ విషయం గురించి గత రాత్రి నుంచి చాలాసార్లే మాట్లాడాను. నేను మీతో ఉన్నా' అని మమతా బెనర్జీ తెలిపారు. ఎవరైతే ఉద్యోగాలు కోల్పోయారో వారి తరఫున రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో దాఖలు చేస్తామని, అప్పటివరకూ ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని మమత విజ్ఞప్తి చేశారు. కాగా, వెస్ట్ బెంగాల్‌లో 2016కు సంబంధించి ఉపాధ్యాయ నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు 2024లో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. నియామకాల్లో భారీ అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన పశ్చిమబెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్(డబ్ల్యూబీఎస్ఎస్సీ)కు అత్యున్నత న్యాయస్థానం తలంటింది. మొత్తం 25,753 మంది ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాల్లో అవకతవకలను, లోపాలను ఉద్దేశపూర్వకంగానే కప్పిపుచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ..మొత్తం నియామకాలు చెల్లవని తీర్పు వెలువరించింది. మళ్లీ నియామకాలు చేపట్టాలని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం ఆదేశించింది.

## ఒక్క పెళ్లి ఖర్చుతో ఒకే మండపంలో ఆరు పెళ్లిళ్లు..!



ఈ రోజుల్లో పెళ్లంటే లక్షల్లో ఖర్చవుతోంది. సామాన్యులు సైతం పెళ్లిళ్ల కోసం తమ తాహతుకు మించి ఖర్చు చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో హర్యానాకు చెందిన ఓ కుటుంబం ఖర్చును తగ్గించుకునేందుకు వినూత్న ప్రయత్నం చేసింది. ఇద్దరు అన్నదమ్ములు తమ పిల్లలకు ఒకే వేదికపై ఒకే ఖర్చుతో పెళ్లిళ్లు చేశారు. వారి ప్రయత్నాన్ని అందరూ మెచ్చుకుంటున్నారు. ఇలాంటి పెళ్లిళ్ల వల్ల ఖర్చు తగ్గడమేగాక, కుటుంబంలో ఐక్యతాభావం పెరుగుతుందని ప్రశంసిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. హర్యానాలోని హిసార్ జిల్లాకు చెందిన ఇద్దరు అన్నదమ్ములు తమ ఆరుగురు పిల్లలకు ఒకేసారి పెళ్లిళ్లు చేశారు. డబ్బులతోపాటు సమయాన్ని కూడా ఆదా చేసుకున్నారు. జిల్లాలోని గవార్ గ్రామంలో ఈ వివాహాలు జరిగాయి. గవార్ గ్రామానికి చెందిన రాజేష్ పూనియా, అమర్‌సింగ్ పూనియా అనే ఇద్దరు అన్నదమ్ములు తమ ఆరుగురు పిల్లలకు ఒకే వేదికపై రెండు రోజుల్లో పెళ్లిళ్లు జరిపించారు. ఏప్రిల్ 18, 19 తేదీల్లో ఈ వివాహాలు జరిగాయి. ఇద్దరు కుమారుల పెళ్లిళ్లను ఏప్రిల్ 18న, నలుగురు కుమార్తెల పెళ్లిళ్లను ఏప్రిల్ 19న జరిపించారు. వీళ్లంతా నాలుగు వేర్వేరు కుటుంబాలకు కోడళ్లు, అల్లుళ్లు అయ్యారు. కవిత (27), ప్రియాంక (26), సందీప్ (21) ముగ్గురూ రాజేష్ పూనియా పిల్లలు కాగా.. మోనికా (29), ప్రీతి (27), సంజయ్ (30) ముగ్గురూ అమర్‌సింగ్ పూనియా పిల్లలు. అమర్‌సింగ్ కుమార్తెలు మోనికా, ప్రీతి ఇద్దరూ సొంత అన్నదమ్ములను పెళ్లి చేసుకోగా, రాజేష్, అమర్‌సింగ్‌ల కుమారులు సంజయ్, సందీప్ ఇద్దరూ సొంత అక్కాచెల్లెళ్లను వివాహం చేసుకున్నారు. ఒక పెళ్లి ఖర్చుతో అందరి పెళ్లిళ్లు పూర్తయ్యాయి. మొత్తం నాలుగు ఊర్లలో ఈ పెళ్లిళ్లకు సంబంధించిన ఊరేగింపులు జరిగాయి. ఆరుగురి పెళ్లిళ్లు ఒకేసారి చేసిన అన్నదమ్ములను అంతా పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు. అయితే పూనియా కుటుంబం చేసిన కార్యక్రమంపై గ్రామ వాసి రమేశ్ హవల్దార్ మీడియాతో మాట్లాడారు. 'మేము కూడా అలాగే చేస్తాం. కుటుంబాలు కలిసి వివాహం చేసుకోవడం ద్వారా డబ్బు ఆదా కావడమే కాకుండా, సమాజానికి సోదరభావ సందేశం ఇచ్చినట్లవుతుంది. ద్రవ్యోల్బణం, సమయాన్ని ఆదా చేయడానికి కలిసి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో సామాన్యులు సమాజానికి మంచి సందేశం ఇవ్వాలి' అని పేర్కొన్నారు.

## పార్లమెంటే సుప్రీం..
## ఉప రాష్ట్రపతి నోట మళ్లీ అదే తరహా వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** ఉప రాష్ట్రపతి, రాజ్య సభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగపరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే 'అల్టిమేట్ మాస్టర్స్' అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ పంపిన బిల్లులకు రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు సమ్మతి తెలపాలని సుప్రీంకోర్టు గడువు విధించడంపై ధన్‌ఖడ్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మరోసారి అదే తరహా వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికైన ప్రజాప్రతినిధులు జవాబుదారీతనంగా ఉండాలి. అది ఎమర్జెన్సీ విధించిన ప్రధాని అయినా సరే!. ప్రజలకు రక్షణ కల్పించేందుకే ప్రజాస్వామ్యం. రాజ్యాంగపరమైన అంశాల్లో ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. కాబట్టి పార్లమెంటే సుప్రీం" అని అన్నారాయన. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం గురించి కూడా ధన్‌ఖడ్ ప్రస్తావించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. ఇంతకు ముందు తాను చేసిన వ్యాఖ్యలపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. రాజ్యాంగ కార్యకర్తగా తాను మాట్లాడే ప్రతి మాట అత్యున్నత జాతీయ ప్రయోజనాలకు మార్గనిర్దేశం చేయబడుతుందని అన్నారు. అంతకు ముందు.. "రాష్ట్రపతికి గడువు నిర్దేశించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం తగదు. ప్రజాస్వామ్యశక్తులపై అణుక్షిపణిని సుప్రీంకోర్టు ప్రయోగించరాదు. ఇప్పుడు.. శాసనాలు చేయగలిగే జడ్జీలు మనకు ఉన్నారు! కార్యనిర్వాహక విధులూ వారే నిర్వర్తించేస్తారు. సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు. వారికి మాత్రం ఎలాంటి జవాబుదారీతనం ఉండదు. ఎందుకంటే దేశ చట్టాలు వారికి వర్తించవు" అని ఢిల్లీ హైకోర్టు జడ్జి నోట్ల కట్టల వ్యవహారాన్ని సుప్రీం కోర్టు రాష్ట్రపతికి బిల్లుల విషయంలో గడువు విధించడానికి ముడిపెడుతూ ధన్‌ఖడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఓ సీనియర్ న్యాయవాది, పైగా ఉప రాష్ట్రపతి హోదాలో ఉండి ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని ప్రతిపేక్షాలు సహా మేధో వర్గం తీవ్రంగా తప్పుబట్టింది. మరోవైపు.. బీజేపీ నేతలు సహా ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలపై పరోక్షంగా సుప్రీం కోర్టు స్పందించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తాము కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటున్నామనే ఆరోపణలు ఎదుర్కొంటున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అని బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది.

## జమ్మూకశ్మీర్ ఉగ్రదాడిలో 28మంది మృతి



**జమ్మూ కశ్మీర్:** జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులు పేట్రగిపోయారు. అనంత్‌నాగ్ జిల్లా పహెల్ గామ్‌లో ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు టూరిస్టులపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల దాడిలో 28మంది టూరిస్టులు మరణించారు. పదిమందికిపై టూరిస్ట్‌లకు బుల్లెట్ గాయాలయ్యాయి. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమ్మర్ సీజన్ కావడంతో మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొనే పహల్గాంలోని బైసరీన్ వ్యాలీ ప్రాంతాన్ని చూసేందుకు పర్యాటకులు పోటెత్తారు. అయితే, ఈ బైసరీన్ వ్యాలీని సందర్శించాలంటే కాలినడకన లేదంటే గుర్రాలమీద చేరాల్సి ఉంటుంది. దీన్నే అదునుగా భావించిన ముష్కరులు పర్యాటకులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. ముష్కరుల కాల్పులపై అప్రమత్తమైన భారత భద్రతాబలగాలు కూంబింగ్ ముమ్మరం చేశాయి. పర్యాటకులపై దాడి చేసింది తామేనని టీఆర్ఎఫ్ ప్రకటించింది.

**ప్రధాని మోదీ ఆరా**

కాల్పుల ఘటనపై కేంద్రం అప్రమత్తమైంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అధ్యక్షతన ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించింది. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని దుబాయ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఖండించారు. కాల్పుల ఘటనపై అమిత్‌షాతో మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఫోన్‌లోనే పరిస్థితులను అమిత్‌షా వివరించారు. అయితే ఘటనాస్థలికి వెళ్లాలని అమిత్‌షాకు సూచించారు.

## ఉగ్రవాదుల దష్టపన్నాగం ఎన్నటికీ నెరవేరదు




**న్యూఢిల్లీ:** టూరిస్టులే లక్ష్యంగా జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ దురాగతానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతామని, ఎవరినీ విడిచిపెట్టే ప్రసకే లేదని అన్నారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారత్ కృతనిశ్చయాన్ని ఇలాంటి దుష్టశక్తుల పన్నాగాలు నీరుగార్చలేవని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. దీనికి ముందు, సౌదీ పర్యటనలో ఉన్న మోదీ పహల్గాం ఘటనపై కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాకు ఫోన్ చేశారు. దాడి ఘటన గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లి భద్రతా పరిస్థితిని సమీక్షించాలని చెప్పారు.

## ఉపరాష్ట్రపతి ధన్ ఖడ్ వ్యాఖ్యలకు
## కపిల్ సిబాల్ కౌంటర్!



**న్యూఢిల్లీ:** పార్లమెంటే సుప్రీం అంటూ ఉప రాష్ట్రపతి, రాజ్య సభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఎంపీ కపిల్ సిబాల్ పరోక్షంగా కౌంటరిచ్చారు. ఇక్కడ పార్లమెంట్ సుప్రిమా.. లేక కార్యనిర్వాహక శాఖ సుప్రిమా అనేది ప్రశ్నే కాదని, కేవలం రాజ్యాంగం మాత్రమే ఇక్కడ సుప్రీం అంటూ సిబాల్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా కపిల్ సిబాల్ స్పందించారు. భారతదేశంలో చట్టాన్ని ఎలా అర్థం చేసుకుంటుందనే దానికి కపిల్ సిబాల్ వివరణ ఇచ్చారు. ' పార్లమెంట్, కార్యనిర్వహాక శాఖ సుప్రీం కాదు.. రాజ్యాంగమే మన దేశంలో సుప్రీం. ఇప్పటివరకూ దేశం చట్టాన్ని ఇలానే అర్థం చేసుకుంది' అని స్పష్టం చేశారు. కాగా, రాజ్యాంగపరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే 'అల్టిమేట్ మాస్టర్స్' అని జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. . రాష్ట్ర గవర్నర్ పంపిన బిల్లులకు రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు సమ్మతి తెలపాలని సుప్రీంకోర్టు గడువు విధించడంపై ధన్‌ఖడ్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిన ధన్ ఖడ్.. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మరోసారి అదే తరహా వ్యాఖ్యలు చేశారు "ఎన్నికైన ప్రజాప్రతినిధులు జవాబుదారీతనంగా ఉండాలి. అది ఎమర్జెన్సీ విధించిన ప్రధాని అయినా సరే!. ప్రజలకు రక్షణ కల్పించేందుకే ప్రజాస్వామ్యం. రాజ్యాంగపరమైన అంశాల్లో ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. కాబట్టి పార్లమెంటే సుప్రీం అని పేర్కొ?న్నారు.

## ఉగ్ర హంతకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు




**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి ఘటనను కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ఖండించారు. ఈ ఘతుకానికి పాల్పడిన వారు తీవ్ర పరిణామాలను చవిచూస్తున్నారని, ఎవరినీ విడిచిపెట్టే ప్రసక్తి లేదని చెప్పారు. భద్రతా పరిస్థితిని సమీక్షించేందుకు శ్రీనగర్ వెళ్తున్నట్టు చెప్పారు. "పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రదాడి తీవ్రంగా బాధించింది. ఇందులో పాల్గొన్న వారికి విడిచిపెట్టే ప్రసక్తి లేదు. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఘటన గురించి ప్రధానమంత్రి మోదీకి వివరించారు. సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం జరిపాను. అత్యవసర భద్రతా సమీక్ష కోసం శ్రీనగర్ వెళ్తున్నాను" అని అమిత్‌షా ఒక ట్వీట్‌లో తెలిపారు.

**రాజ్‌నాథ్ సింగ్ స్పందన**

హహల్గాంలో ఉగ్రదాడి ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. అమాయక పౌరులపై దాడి పిరికిపందల చర్య అని అన్నారు. బాధిత కుటుంబాలను తలుచుకుంటే ఆవేదన కలుగుతోందన్నారు. వారి క్షేమం కోసం ప్రార్థిస్తున్నట్టు చెప్పారు.

# మొదటిసారి ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నా

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ పీఏసీ సమావేశంలో కూటమి ప్రభుత్వ కక్ష రాజకీయాలపై వైఎస్ జగన్ మండిపడ్డారు. ముంబై నటి జత్వానీని వేధించారంటూ సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయుల్ని కూటమి ప్రభుత్వం అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామంపై వైఎస్ జగన్ వైఎస్సార్‌సీపీ పీఏసీ మీటింగ్‌లో స్పందించారు. "రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. ప్రజా సమస్యలు, అన్యాయాలు, అక్రమాలు, అవినీతి ప్రజల్లోకి వెళ్లకుండా డైవర్షన్ చేస్తున్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులును అరెస్ట్ చేయడం కూటమి కక్ష రాజకీయాలకు పరాకాష్ట. ఇదే కేసులో మరో ఇద్దరు పోలీస్ అధికారుల పట? ప్రభుత్వ తీరును కోర్టు తప్పుబట్టింది.

. మొదటి సారి ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నా. ఒక వ్యక్తిని ఇరికించడానికి కేసులు క్రియేట్ చేస్తున్నారు. తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు. రాష్ట్రం ఎటువైపు వెళ్తుందో అర్థం కావడం లేదు. రాష్ట్రంలోని వ్యవస్థలను దిగజారస్తున్నారు. దుష్ట సంప్రదాయాలకు తెర లేపుతున్నారు. ప్రభుత్వం ఇలా పోతే రాష్ట్రంలో అరాచకం తప్ప ఏం మిగలదు.

.. ఎంపీ మిథున్ రెడ్డిని(%వీూ వీఙ్ష్రబఅ =వఎఎఎ%) కూడా టార్గెట్ చేశారు. ఎలాగైనా మిథున్‌రెడ్డిని ఇరికించాలని చూస్తున్నారు. కాలేజీ రోజుల్లో చంద్రబాబును పెద్దిరెడ్డి ఎదురించారు. కాబట్టే పెద్దిరెడ్డి కుటుంబంపై చంద్రబాబు కక్ష పెంచుకున్నారు. లేని ఆరోపణలు, తప్పుడు సాక్ష్యాలు సృష్టించి పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారు. బాబు హయాంలో లిక్కర్ స్కాంపైనా గతంలో సీఐడీ కేసు పెట్టింది. మనం తెచ్చిన లిక్కర్ పాలసీ(%బూ=జ్రూ ూఆనబశీతీ ూశీశ్రీఱఎ%) విప్లవాత్మకమైంది. ప్రైవేట్ దుకాణాలు తీసేసి ప్రభుత్వమే నిర్వహించింది. లిక్కర్ అమ్మకాలు తగ్గిస్తే లంచాలు ఇస్తారా? అమ్మకాలు పెంచితే లంచాలు ఇస్తారా? ఈ అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి.." అని పీఏసీ సభ్యులను ఉద్దేశించి వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు.

"విశాఖలో రూ.3వేల కోట్ల భూమిని ఊరు పేరులేని కంపెనీకి రూపాయికే కట్టబెట్టారు. లులూ గ్రూపునకు రూ.1500–2000 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టారు. రాజధానిలో నిర్మాణపు పనుల అంచనాలను విపరీతంగా పెంచి దోచేస్తున్నారు. అప్పటి రేట్లతో పోలిస్తే సిమెంటు, స్టీల్ రేట్లు పెరిగాయి. రూ.36వేల కోట్ల పనులను ఇప్పుడు రూ.77 వేలకు పెంచారు. జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ తీసేశారు. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకు వచ్చారు. ఇంత దోపిడీని గతంలో ఎప్పుడూ చూడలేదు. గతంలో అనేకసార్లు నేను చెప్పాను. గతంలో మనం చేసినట్టుగా ఎందుకు బటన్‌లు నొక్కలేదు అని అడిగాను. బటన్‌లు నొక్కితే చంద్రబాబు లాంటివారికి ఏమీ రాదు. ప్రజల ఖాతాలకే నేరుగా వెళ్తోంది. అందుకనే చంద్రబాబు బటన్‌లు నొక్కడంలేదు.

..రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు తగ్గిపోతున్నాయి. కాని, దేశవ్యాప్తంగా ఆదాయాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ పెద్దల జేబుల్లోకి ఆదాయాలు పెరుగుతున్నాయి. ఏదైనా ముఖ్యమైన ప్రజలకు సంబంధించిన సమస్య బయటకు వచ్చిందంటే, వెంటనే చంద్రబాబు డైవర్ట్ చేస్తున్నాడు. ఏమీలేకపోతే.. జగన్ మీద ఎవరో ఒకర్ని తీసుకు వచ్చి మాట్లాడిస్తున్నాడు. లేకపోతే ఎవరో ఒకర్ని అరెస్టు చేస్తున్నాడు. ప్రజల నోటిలోకి నాలుగేళ్లు ఇప్పుడు ఎందుకు పోవడంలేదు? మన ప్రభుత్వ పథకాలన్నీ ఎందుకు రద్దుచేశారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయి. ఆరోగ్యశ్రీ పూర్తిగా ఎత్తివేశారు. రూ.3500 కోట్ల బకాయిలు ఎందుకు పెట్టారు?

..ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడంలేదు. ప్రతి క్వార్టర్‌కు రూ.700 కోట్లు ఇవ్వాలి. ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన కింద రూ.3900 కోట్లు బకాయి గత ఏడాది పెట్టారు. ఇప్పుడు ఈ ఏడాది ప్రారంభమైంది. మళ్లీ ఈ ఏడాది ఫీజు రీయింబర్స్‌మెంట్ కలుపుకుంటే రూ.7వేల కోట్లకు గాను రూ.700 కోట్లు ఇచ్చాడు. ఏ రైతుకు గిట్టుబాటు ధరలేదు. పెట్టుబడి సహాయం లేదు. ఉచిత పంటల బీమా లేదు. వ్యవస్థల్లో పారదర్శకత లేదు. పెన్షన్లు నాలుగు లక్షలు తగ్గించాడు. కొత్తగా ఒక్క పెన్షన్ ఇచ్చింది లేదు. ఎక్కడ చూసినా రెడ్‌బుక్ పాలనే కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో %బూాజ% గణనీయమైన పాత్ర పోషించాల్సి ఉంటుంది. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు మమేకం కావాలి. జిల్లా అధ్యక్షులను సమన్వయం చేసుకోవాలి. పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యాన్ని అందించాలి.

మొదటిసారి ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నా: వైఎస్ జగన్

..పార్టీ అధికారంలోకి వస్తుంది.. మరింతగా ప్రజలకు సేవలందిస్తుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. పార్టీకి చెందిన ప్రతీ కార్యక్రమాన్ని మనది అనుకుని చేసుకోవాలి. అందర్నీ కలుపుకుంటూ ముందుకు వెళ్లాలి. మన పార్టీకి పెద్దగా మీడియా లేదు. టీడీపీకి పత్రికలు, అనేక ఛానళ్లు ఉన్నారు. సోషల్ మీడియాలో వారికి ఉన్మాదులు ఉన్నారు. అందుకనే గ్రామస్థాయిలో కార్యకర్తను తయారు చేయాలి. అన్యాయాలను ఎదిరించడానికి, ప్రజల ముందు పెట్టడానికి ఫోన్ అనే ఒక బ్రహ్మాండమైన సాధనాన్ని వాడుకోవాలి. దీనిపై అందరికీ అవగాహన కల్పించాలి.

..కాంగ్రెస్ పార్టీని విభేదించి బయటకు వచ్చినప్పుడు మనపై ఇప్పటి మాదిరిగానే మనపై తప్పుడు ప్రచారాలు, దుర్మార్గపు ప్రచారాలు చేశారు. కాని ప్రజలు మనల్ని నమ్మారు, ఆశీర్వదించారు. ఇప్పుడు కూడా చంద్రబాబుపై వ్యతిరేకతను మూసేయడానికి వాళ్ల మీడియా ప్రయత్నిస్తుంది. కాని ప్రజల తీర్పే అంతిమం. వాళ్లిచ్చే నిర్ణయాన్ని ఎవ్వరూ మార్చలేరు. రాష్ట్రాన్ని ఒక భయంలో పెట్టి, పాలన కొనసాగించాలన్న చంద్రబాబు నాయుడి ధోరణిపై కచ్చితంగా ప్రజలు తగిన రీతిలో స్పందిస్తారు. చంద్రబాబు పెడుతున్న కేసులకు ఏమవుతుంది? జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు. 16 నెలలు నన్ను జైల్లో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితులు లేకుండా చేశారు. కానీ ప్రజలు ఆశీర్వదించారు. ఇవాళ ప్రతి గ్రామంలో మన పార్టీ ఉంది. ఎవ్వరూ ఆపలేరు. ఈ ప్రభుత్వం ఎన్నికేసులు పెడితే, ప్రజలు అంతా స్పందిస్తారు.

..కలియుగంలో రాజకీయాలు ఈ రీతిలోనే ఉంటున్నాయి. కాని, భయపడి రాజకీయాలు మానుకుంటారు అనుకోవడం పొరపాటు. ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, పన్నాగాలు తాత్కాలికం. మన పార్టీకి ఉన్న విలువలు, విశ్వసనీయత మనల్ని ముందుండి నడిపిస్తాయి. ప్రజలకు చేసిన మంచి ఇంకా ఆయా కుటుంబాల్లో బతికే ఉంది. ఈ మేరకు పీఏసీ సభ్యులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేయాలి. వారిలో స్ఫూర్తిని నింపాలి. కష్టాలనుంచే నాయకులు ఎదుగుతారు. ప్రతిపక్షంలో మనం చేసే పోరాటాలను ప్రజలు గుర్తిస్తారు. ఆశీర్వదిస్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మన చేసే పోరాటాలు, ప్రజా సమస్యలపట్ల స్పందిస్తున్న తీరును ప్రజలు గుర్తిస్తారు. ఒక పార్టీకి నాయకుడిగా వారి పనితీరు కూడా నా దృష్టికి వస్తుంది. ఇంకా టైముందిలే, తర్వాత చూద్దాంలే అన్న ధోరణి వద్దు.

..పార్టీలో అత్యున్నత స్థాయిలో ఉన్న మీరు స్పందిస్తే, ఆ సంకేతం పార్టీ శ్రేణులకూ వెళ్తుంది, ప్రజల్లోకి వెళ్తుంది. ఈ మూడు సంవత్సరాలు కూడా ప్రజల్లోకి ఉద్ధృతంగా వెళ్లాలి. ప్రజల తరఫున గట్టిగా ప్రశ్నించాలి.. పోరాటం చేయాలి. ఎలాంటి రాజీపడొద్దు. ప్రతి సమావేశంలోనూ అజెండాను నిర్దేశించుకుని దానిపైన డిస్కషన్ చేయాలి. పార్టీకి సూచనలు చేయాలి. పార్టీ ఐక్యంగా ఉండి, పార్టీ కార్యక్రమాలను బలోపేతంగా ముందుకు తీసుకెళ్లాలి. ఏ జిల్లాలో ఏ సమస్య వచ్చినా, ఆ సమస్య మనది అనుకుని దాని పరిష్కారం కోసం ప్రయత్నించాలి. వెంటనే కమిటీలు ఏర్పాటు చేసుకుని ముందుకు వెళ్లాలి. ఎవరో ఏదో ఆదేశాలు ఇస్తారని వెయిట్ చేయాల్సిన అవసరం లేదు, ప్రజలకు అండగా ఉండడం, పార్టీని బలోపేతం చేయడం అన్నది ముఖ్యం" అని వైఎస్ జగన్ చెప్పారు.

# రాజ్ కసిరెడ్డికి రిమాండ్

-మొదటిపేజీ తరువాయి

ఐదేళ్లలో రూ.3250 కోట్లు లిక్కర్ కంపెనీల నుంచి కమీషన్లు తీసుకున్నారు. పేరుకు ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా ఉన్నప్పటికీ బేవరేజెస్ కార్పొరేషన్‌లో చక్రం తిప్పారు. అప్పుడు స్పెషలాఫీసర్‌గా ఉన్న సత్యప్రసాద్, బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి వాంగ్మూలాల ద్వారా ఈ విషయం స్పష్టమైంది. సత్యప్రసాద్‌ది ఈ రాష్ట్రం కానప్పటికీ... కన్ఫర్డ్ ఐఏఎస్ ఇప్పిస్తా మని హామీ ఇచ్చి వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ఇక్కడికి తీసుకొచ్చారు. ఈ కేసులో 29 మంది నిందితులున్నారు. లోతుగా విచారణ జరగాలి" అని కోరారు. ఇక... కసిరెడ్డి తరఫున మాజీ అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. 'సిట్'కు అంలు చట్టబద్ధతే లేదన్నారు. రాజ్ కసిరెడ్డి ప్రభుత్వ ఉద్యోగి కాదని ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ చట్టం వర్తించదని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం... మంగళవారం అర్ధరాత్రి దాటాక రాజ్ కసిరెడ్డికి 6వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

**ముడుపుల ప్రవాహం ఇలా...**

1) బంగారం, షేర్ మార్కెట్ ఖాతాలకు ముడుపుల సొమ్మును జమ చేసేవారు.

2) ముడుపుల సొమ్మును కొన్ని కంపెనీలు కసిరెడ్డి సూచించిన రియల్ ఎస్టేట్ కంపెనీలు, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పెట్టుబడులుగా పెట్టాయి. మరికొన్ని... తెలివిగా తమ రంగంలోని లిక్కర్ కంపెనీల్లోనే పెట్టుబడులు పెట్టాయి.

3) వందల కోట్లలో ఉన్న ముడుపులను షెల్‌కంపెనీలకు మళ్లించారు. హవాలా మార్గంలో దేశ, విదేశాలకు దారి మళ్లించారు. ఇందులో భాగస్వాములైన వారి నెట్‌వర్క్‌కు రాజకీయ పార్టీతో



ఉన్న లింకుల గురించి మరింత లోతుగా విచారణ జరుగుతోంది.

4) ముడుపుల చెల్లింపులకు ముడి సరుకు సరఫరా చేసే సంస్థలనూ వాడుకున్నారు. ఉదాహరణకు... సీసాలు, కార్టన్ బాక్సుల వంటి సరఫరా సంస్థలకు లెక్కప్రకారం కోటి రూపాయలు చెల్లించాలనుకుంటే, 15 కోట్లు ఇచ్చేవారు. కోటి ఆ కంపెనీకి, మిగిలిన 14 కోట్లు దొడ్డిదారిన కసిరెడ్డి టీమ్‌కు చేరేవి.

5) ముడుపుల సొమ్మును వ్యాపార ప్రమోషన్‌ల పేరిట దొంగ ఖాతాలకు దారి మళ్లించేలా కసిరెడ్డి ప్లాన్ చేయించారు. తమ బ్రాండ్ ప్రమోషన్ కోసం... మరో ప్రచార కంపెనీకి డబ్బులు చెల్లించినట్లు చూపే వాళ్లు. ఇందుకోసం అనేక షెల్ కంపెనీలను, నకిలీ ఇన్‌వాయిసలు పుట్టించారు. అదంతా చివరికి రాజ్ కసిరెడ్డి చేతికే వచ్చేది.

**లిక్కర్ స్కామ్‌లో నిందితులు 29 మంది**

**ఏ1 రాజ్ కసిరెడ్డి, ఏ4 ఎంపీ మిథున్‌రెడ్డి ఏ 5 విజయసాయి**

మద్యం కుంభకోణం కేసులో మొత్తం 29 మందిని నిందితులుగా చేర్చారు. ఇందులో కొందరు వ్యక్తులు, కొన్ని సంస్థలు ఉన్నాయి. ఏ1గా కసిరెడ్డి రాజశేఖరరెడ్డి(రాజ్ కసిరెడ్డి), ఏ2 బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ డి.వాసుదేవరెడ్డి, ఏ3 ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డి.సత్యప్రసాద్, ఏ4 ఎంపీ మిథున్‌రెడ్డి, ఏ5 మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, ఏ6 సజ్జల శ్రీధర్‌రెడ్డి (నంద్యాల), ఏ7 ముప్పిడి అవినాశ్‌రెడ్డి (హైదరాబాద్), ఏ8 బూనేటి చాణక్య (హైదరాబాద్), ఏ9 టి.ఈశ్వర్ కిరణ్ కుమార్‌రెడ్డి (తిరుపతి), ఏ10 ఎస్‌కె.సైఫ్ అహ్మద్ (శ్రీకాళహస్తి), ఏ11 ఆల్విక్ మల్టీ వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్, ఏ12 కృపాటి ఎంటర్‌ప్రైజెస్, ఏ13 నైస్నా మల్టీ వెంచర్, ఏ14 ట్రిఫర్ ఎంటర్‌ప్రైజెస్, ఏ15 విక్సో ఎంటర్‌ప్రైజెస్, ఏ16 డి–కార్ట్ లాజిస్టిక్స్, ఏ17 టెక్కర్ ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్, ఏ18 దీపక్ ఎంటర్‌ప్రైజెస్, ఏ19 విశాల్ ఎంటర్‌ప్రైజెస్, ఏ20 లావిశ్ ఎంటర్‌ప్రైజెస్, ఏ21 కీరాజ్ ఎంటర్‌ప్రైజెస్, ఏ22 అర్రోయో సర్వీసెస్, ఏ23 ఎజీలోడ్ నెట్‌వర్క్, ఏ24 బాలాజీ ట్రేడింగ్, ఏ25 అదాన్ డిస్టిలరీ, ఏ26 లీలా డిస్టిలరీ, ఏ27 న్యూ మోంట్ గోల్డ్ అండ్ జ్యూవెలరీ, ఏ28 రుచిత జ్యూవెలర్స్, ఏ29 మలిష్క గోల్డ్ అండ్ జ్యూవెలరీ ఉన్నాయి.

# జత్వానీ కేసులో..పీఎస్సార్ అరెస్టు

-మొదటిపేజీ తరువాయి

మధ్యాహ్నానికి విజయవాడ కానూరులో ఉన్న సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి తరలించి విచారించారు. ఆయనకు బుధవారం ఉదయం వైద్య పరీక్షలు నిర్వహించి... కోర్టులో హాజరు పరచనున్నారు.

**ఇదీ కేసు నేపథ్యం...**

జగన్‌కు సన్నిహితుడైన పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్‌ను ముంబైలో నమోదైన కేసు నుంచి బయటపడేసేందుకు అప్పట్లో భారీ స్కెచ్ వేశారు. ఆయనపై ఫిర్యాదు చేసిన నటి కాదంబరి జత్వానీని బెదిరించి దారికి తెచ్చుకుని... కేసు వాపస్ చేసుకునేలా స్కెచ్ గీశారు. ఇందులో... కీలకపాత్ర అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులుదే! ఆయన ఆదేశాల మేరకు అప్పటి విజయవాడ పోలీసు కమిషనర్ కాంతిరాణా తాతా, డీసీపీ విశాల్ గున్నీ కదిలారు. వ్యూహాత్మకంగా... జత్వానీపై వైసపీ నేత కుక్కల విద్యాసాగర్ చేత ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించారు. ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ముందే పోలీసులు ముంబైకి విమాన టికెట్లను బుక్ చేసుకున్నారు. ఇదేదో జాతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యమున్న కేసులాగా... ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీయే నేరుగా ముంబైకి వెళ్లి జత్వానీని అదుపులోకి తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాదంబరి జత్వానీ తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. కుక్కల విద్యాసాగర్, పీఎస్సార్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్‌గున్నీ, అప్పటి ఇబ్రహీంపట్నం ఇన్‌స్పెక్టర్ ముత్యాల సత్యనారాయణ, పశ్చిమ జోన్ ఏసీపీ హనుమంత రావుతోపాటు మరి కొంతమందిపై ఐపీసీ 192, 211, 218, 220, 354(డి), 467, 420, 471 రెడ్ విత్ 120(బి), ఐటీ యాక్ట్66(ఎ) సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఆ తర్వాత ఐపీసీ 193, 195, 166, 166(ఎ), 167, 342 రెడ్‌విత్ 34 సెక్షన్లను కూడా చేర్చి... సీఐడీకి బదిలీ చేశారు. కాంతి రాణా, విశాల్‌గున్నీ, హనుమంతరావు, సత్యనారాయణ తమపై కేసు కొట్టివేయాలని హైకోర్టులో ఇప్పటికే పిటిషన్లు దాఖలు చేశారు.

**నాకేం సంబంధం?**

కాదంబరి 'బ్యాడ్ లేడీ'.. సీఐడీ విచారణలో పీఎస్సార్

కాదంబరి జెత్వానీ అక్రమ అరెస్టుతో తనకేమీ సంబంధం లేదని పీఎస్సార్ ఆంజనేయులు పేర్కొన్నట్లు తెలిసింది. సీఐడీ కార్యాలయంలో ఆయనను మంగళవారం మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 వరకు కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ప్రశ్నించారు. "జెత్వానీ బ్యాడ్ లేడీ. ఆమె అరెస్టు అప్పుడు నేను ఇంటెలిజెన్స్ చీఫ్‌ను. నాకు ఈ కేసుతో ఏం సంబంధం? ఇది లోకల్ పోలీసులకు సంబంధించిన కేసు. నన్ను ఎందుకు అరెస్టు చేశారు" అని ఎదురు ప్రశ్నించినట్లు సమాచారం.



## మే 2న అమరావతికి ప్రధాని రాక

-మొదటిపేజీ తరువాయి

రహదారుల్లో వచ్చే వాహనాలు అమరావతికి చేరుకోవడానికి పెద్దఎత్తున పోలీసులను మోహరించి ఎలా వెళ్లాలో సూచనలు చేస్తారు. అత్యధికంగా గుంటూరు రేంజ్ పరిధిలోని సిబ్బందికి విధులు కేటాయించారు. దీంతోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి రప్పిస్తున్నారు. దూర ప్రాంతాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది ఏప్రిల్ 30కల్లా రిపోర్టు చేసేలా విధులు కేటాయిస్తున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ఎవరైతే పర్యవేక్షణాధికారి ఉంటారో ఆయనే తన కింద పనిచేసే సిబ్బందిని కూడా వారి ప్రాంతాల నుంచి తీసుకు రావాల్సి ఉంటుంది. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన గ్యాలరీ..మార్గాల్లో విధి నిర్వహణ సీరియస్‌గా తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఐజీ, డీఐజీ, ఎస్పీ స్థాయి కలిగిన 10 మందికి పైగా ఐపీఎస్‌లు, 70 మంది వరకు ఏఎస్పీలు, 100 మంది దాకా డీఎస్పీలు..మిగిలిన వారు సీఐ, ఎస్సైలు, మెన్ ఉంటారు. బాంబు స్క్వాడ్ ఇతరత్రా బందాలు పెద్దఎత్తున బందోబస్తు విధుల్లో ఉండేలా చూస్తున్నారు. అమరావతిలో ప్రధాని పర్యటనకు సంబంధించి సీఆర్డీఏ చకచకా ఏర్పాట్లు చేస్తోంది. మే 2న సచివాలయం వెనుక 250 ఎకరాల్లో భారీ సభ ఏర్పాటు చేస్తున్నారు. వేదిక వద్దకు వచ్చేందుకు పలు మార్గాలను అధికారులు ఖరారు చేశారు. సాయంత్రం 4గంటలకు కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ఈ మార్గాల్లో రాత్రి సమయాల్లో అద్దె ప్రాతిపదికన లైటింగ్ ఏర్పాటు చేసేందుకు రూ.2.41 కోట్లతో స్వల్ప టెండరు ప్రకటనను పిలిచారు. రూ.55.92 లక్షలతో వేదిక వద్ద, రూ.24.31 లక్షలతో పార్కింగ్ ప్రదేశాలు, రూ.58.20 లక్షలతో కంటిన్‌జెంట్ రూట్, వీవీఐపీ, ఒకటో రూట్లలో, రూ.47.49 లక్షలతో 2, 3, 4 వీఐపీ రూట్లలో, రూ. 55.61 లక్షలతో 5, 6, 7 మార్గాల్లో విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ నెల 24వ తేదీ 3 గంటల వరకు బిడ్లు దాఖలు చేసుకునేందుకు అవకాశం ఇచ్చారు.

## తెదేపా నేతలపై వేధింపులకు సీఐడీని వినియోగించిన జగన్

-మొదటిపేజీ తరువాయి

నమోదయ్యాయి. మా వల్ల ఏ అధికారీ ఇబ్బంది పడిన పరిస్థితి లేదు. గత వైకాపా పాలనలో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు. మా పార్టీ నేతలందరిపైనా తప్పుడు కేసులు పెట్టారు. తెదేపా కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. మహిళలు అని చూడకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. తెదేపా నాయకులను వేధించడానికి సీఐడీని వినియోగించిన వ్యక్తి జగన్. కూటమి ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకెళ్లడం లేదు. తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నాం. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా, గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే వెళ్తున్నాం. వైకాపా ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే ఎందుకు అరెస్టు అవుతున్నారో ఆ పార్టీ ఆత్మవిమర్శ చేసుకోవాలి. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మీ లాంటి అధికారులు జైలుకు కూడా వెళ్లారు" అని అనిత అన్నారు. జగన్ 4 గోడల మధ్య కాకుండా ప్రజల్లోకి వచ్చి అక్రమ కేసులు లాంటి మాటలు మాట్లాడితే, ప్రజలే సరైన సమాధానం చెప్తారన్నారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకే డోర్ డెలివరీ హత్య కేసు పునర్ విచారణ జరుగుతోందని అనిత తెలిపారు

## ఎన్విరాన్ మెంటల్ సిటీగా అమరావతి

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ముందు అద్భుత అవకాశం ఊరిస్తోంది. రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అమరావతిని నిర్మించే పనిలో ఉంది. అందులో భాగంగానే అమరావతిలో స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, అమరావతి ఎయిర్‌పోర్టు, అమరావతి రైల్వే లైన్.. ఇలా ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపడుతోంది. అలాగే ప్రపంచంలోనే పూర్తిగా పునరుత్పాదక శక్తితో నడిచే మొదటి నగరంగా అమరావతిని నిలిపేలా ప్రభుత్వం, అధికారులు పనిచేస్తున్నారు. అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ నగరంగా అభివృద్ధి చేస్తున్న అధికారులు.. అమరావతి రాజధాని అవసరాల కోసం సౌర, పవన, జలవిద్యుత్ వనరుల నుంచి 2,700 మెగావాట్ల క్లీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.మరోవైపు అమరావతి పునఃప్రారంభానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్న సంగతి తెలిసిందే. మే 2వ తేదీన ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి రీలాంఛింగ్ కార్యక్రమం జరగనుంది. మొత్తం 65 వేలకోట్ల అంచనా వ్యయంతో అమరావతి నిర్మాణాన్ని చేపడుతున్నారు. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో కృష్ణా నదీతీరంలో అమరావతి కొలువు దీరనుంది. విజయవాడ, గుంటూరు నగరాల మధ్య పర్యావరణహిత రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దనున్నారు. పూర్తిగా గ్రీన్ ఎనర్జీ వినియోగం ద్వారా అమరావతిని ప్రపంచానికి ఓ రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకోసం 2,700 మెగావాట్ల విద్యుత్‌ను సౌర, పవన, జలవిద్యుత్ ద్వారా ఉత్పత్తి చేయనున్నారు.పునరుత్పాదక శక్తి వనరుల వినియోగం ద్వారా శిలాజ ఇంధనాల అవసరాన్ని తొలగించాలని.. పర్యావరణహిత నగరంగా అమరావతిని తీర్చిదిద్దాలని అధికారుల ఆలోచన. మరోవైపు 2050 నాటికి అమరావతికి 2.7 గిగావాట్ల విద్యుత్ అవసరమవుతుందని అధికారుల అంచనా. ఇందులో కనీసం 30 శాతాన్ని సోలార్, విండ్ పవర్ ద్వారా ఉత్పత్తి చేయాలని ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందుకోసం రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థలను తప్పనిసరి చేయాలనే ఆలోచన ఉంది. ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టులలో కనీసం మూడో వంతు వాటికి ఈ రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.అలాగే అమరావతి ప్రజా రవాణా వ్యవస్థలో కూడా రెన్యువబుల్ ఎనర్జీ వినియోగించాలని ఆలోచిస్తున్నారు. మెట్రో, ఎలక్ట్రిక్ బస్సులను రెన్యువబుల్ ఎనర్జీతోనే నడిపించాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పార్కులు, బస్ స్టాపులు, నడకదారుల్లో సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయడం ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి చేయాలని ఆలోచిస్తున్నారు. మొత్తంగా పూర్తి స్థాయిలో పునరుత్పాదక శక్తితో నడిచే మొదటి నగరంగా అమరావతిని తీర్చి దిద్దాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు.

మరో కొత్త రైల్వే లైన్

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీలో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణంలో వేగం పెరిగింది. ఇప్పటికే పలు జాతీయ రహదారుల విస్తరణ పనులు జోరందుకున్నాయి. అలాగే కొత్త రహదారి ప్రాజెక్టులు, నూతన రైల్వే లైన్లకు కూడా కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఇక ఏళ్ల తరబడి స్తబ్దుగా ఉన్న రైల్వే ప్రాజెక్టు పనుల్లో కూడా కదలిక వచ్చింది. ఈ క్రమంలోనే కోటిపల్లి – నరసాపురం రైల్వే లైన్ నిర్మాణ పనుల్లో కదలిక వచ్చింది. కోటిపల్లి – నరసాపురం రైల్వే లైన్ ఆ ప్రాంతవాసుల 60 ఏళ్ల కల. ఇటీవల రాష్ట్ర ఎంపీలు కూడా కోటిపల్లి–నర్సాపురం రైల్వే లైన్ పనులు వేగవంతం చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ కోటిపల్లి – నరసాపురం రైల్వే లైన్ పనుల గురించి అప్ డేట్ ఇచ్చారు.కోటిపల్లి– నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి అయ్యే ఖర్చును పూర్తి కేంద్రమే భరించేలా ఆలోచన చేస్తున్నట్లు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. కొంతమంది రైతులు కోర్టుకు వెళ్లటంతోనే కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ అలైన్‌మెంట్ పనులలో జాప్యం జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అన్ని సమస్యలను పరిష్కరించి రైల్వేలైన్ నిర్మాణ పనులు వేగవంతం చేస్తామన్నారు. కోటిపల్లి – నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి 2001లో కేంద్రం ఆమోదించింది. రూ.1,045.20 కోట్లతో నిర్మాణం చేపట్టేందుకు 2001 డిసెంబర్‌లో ఆమోదం తెలిపింది. 2009 నాటికల్లా ఈ రైల్వే లైన్ నిర్మాణం పూర్తికావాల్సి ఉంది. అయితే వివిధ కారణాలతో ఈ ప్రాజెక్టు ముందుకు కదలడం లేదుమరోవైపు కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయించాల్సి ఉందని 2024 ఆగస్టులో రైల్వేశాఖ తెలిపింది. 57.21 కిలోమీటర్ల ఈ లైన్ నిర్మాణానికి 416.79 హెక్టార్ల భూమి అవసరమని.. ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పగించాల్సి ఉందని పేర్కొంది. కోటిపల్లి–నరసాపురం రైల్వే లైన్.. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను కలిపే ముఖ్యమైన రైల్వే ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టులో భాగంగా గోదావరి నదిపై మూడు ప్రధాన వంతెనలు నిర్మించాల్సి ఉంటుంది. అయితే అలైన్‌మెంట్ ఖరారు. భూ కేటాయింపుల కారణంగా కోటిపల్లి నరసాపురం రైల్వేలైన్ నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. అయితే కేంద్ర మంత్రి తాజా ప్రకటనతో ఈ ప్రాజెక్టు పనుల్లో వేగం పెరుగుతుందేమో చూడాలి.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# నాంపల్లి గ్రామం పంచాయతీ సర్పంచ్ స్వర్ణ తో మహిళా సర్పంచులు





### స్వచ్ఛ చల్లపల్లి ని సందర్శించిన మహిళా సర్పంచులు

**ఐరాల ,ఏప్రిల్ 22 స్వర్ణ సాగరం :**

స్వచ్ఛ చల్లపల్లి గ్రామాన్ని మహిళా సర్పంచ్ లు తో కలిసి ఐరాల మండలం నాంపల్లి సర్పంచ్ స్వర్ణ సందర్శించారు. ఆర్థిక సమత మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ నేతృత్వంలో మదనపల్లికి చెందిన ఫౌండేషన్ ఎకలాజికల్ సెక్యూరిటీ సంస్థ ద్వారా అనంతపురం చిత్తూరు జిల్లాలకు చెందిన 30 మంది మహిళ సర్పంచులు చల్లపల్లి వెళ్లారు. దశాబ్ద కాలంగా చల్లపల్లిలో జరుగు తున్న స్వచ్ఛ ఉద్యమని,




గణనీయంగా మారిన గ్రామ రూపురేఖల గురించి తెలుసుకున్నారు. స్వచ్ఛ చల్లపల్లి సారధి డైరెక్టర్ డిఆర్కె ప్రసాదను కలిసి స్వచ్ఛ కార్యక్రమ విశేషాలు తెలుసుకోగా, పదేళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని వారికి పేపర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పారిశుద్ధ్య నిర్వహణ గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సమస్త ప్రాజెక్ట మేనేజర్ రాణి దేవి, సదాశివరావు, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఈవో పివి మాధవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సమతా మండలి కార్యకలాపాలను సత్యనారాయణ వారికి తెలియజేశారు.

# విద్యుత్ మోటార్ల దొంగలు అరెస్ట్



### రూ 5 లక్షల ఐదు వేల విలువగల సొత్తు స్వాధీనం

### పాత్రికేయుల సమావేశంలో నెల్లూరు

### అడిషనల్ ఎస్పీ సౌజన్య వెల్లడి

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 22 :**

తోటపల్లి గూడూరు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో రైతుల పొలాల్లో విద్యుత్ మోటార్లు చోరీ చేస్తూ పట్టుబడిన ముద్దాయిల నుంచి రూ 5 లక్షల 5 వేలు సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు అడిషనల్ ఎస్పి సౌజన్య తెలిపారుమంగళవారం నెల్లూరు రూరల్ డిఎస్పి శ్రీనివాసరావు కృష్ణపట్నం పోర్టు సిఐ రవి నాయక్ తో కలిసి ఈ చోరీ వివరాలను వెల్లడించారు .వ్యసనాలకు లోనైనా కొడవలూరు మండలం నార్త్ రాజు పాలెం కు చెందిన కత్తుల బాబి పొట్లూరు పూర్ణచంద్రరావు , చౌటూరు శీను కలిసి నేరం చేశారని కత్తుల బాబి ఇంటి వద్ద ఉన్న విద్యుత్ మోటార్లను పైపులను ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇటువంటి నేరాలు జరగకుండా పోలీసులు నిఘా ఉంచుతారని తెలిపారు ఈ కేసును ఛేదించిన పోలీసులకు అవార్డులు అందజేశారుఈ సమావేశంలో కృష్ణపట్నం రూరల్ సీఐరవి నాయక్, తోటపల్లి గూడూరు ముత్తుకూరు ఎస్సైలు వీరేంద్రబాబు విశ్వనాథరెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ముదిగోళం గ్రామపంచాయతీని సందర్శించిన ఎంపీడీవో ధనలక్ష్మి



**ఐరాల ,ఏప్రిల్ 22 స్వర్ణసాగరం :**

మండలంలోని ముదుగోళం గ్రామపంచాయతీని సందర్శించిన ఐరాల ఎంపీడీవో ధనలక్ష్మి. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐరాల మండలంలోని ముదిగోళం గ్రామపంచాయతీ సందర్శించి (ఓ హెచ్ ఎస్ ఆర్) ట్యాంకులు మరియు (పి. డబ్ల్యూ ఎస్) స్కీం లీకేజీలు ఉంటే గుర్తించి వాటిని అరికట్టవలసిందిగా పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు తెలియజేయడం అయినది, మండలంలోని కొన్ని పంచాయితీ కార్యదర్శులకు నోటీసులు జారీ చేశారు పరిశుభ్రత లేని కారణంగా వారికి. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అండ్ ఏ ఈ ఈ నందకుమార్, మండల విస్తరణ అధికారి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 22. :**

పెళ్లకూరు ఉప విద్యుత్ కేంద్రం పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెళ్లకూరు మండలం 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రం నందు పవర్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10:00గం ల నుండి మధ్యాహ్నం 2:00 వరకు కరెంటు సరఫరా నిలిపేస్తున్నట్లు చెప్పారు.పెళ్లకూరు, కొత్తూరు, టెంకాయతోపు, చావలి, చిల్లకూరు, జీలపాటూరు గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదు. అందువల్ల విద్యుత్ వినియోగదారులు, ప్రజలు, రైతులు సహకరించవలసినదిగా కోరారు.

# పీఎం ప్రణామం కార్యక్రమంలో భూసార పరీక్ష పై రైతులకు అవగాహన కార్యక్రమం



**స్వర్ణసాగరం తవణంపల్లె ఏప్రిల్-22 :**

తవణంపల్లి మండలం టీ పుత్తూరు గ్రామంలో జిల్లా వనరుల వ్యవసాయ సహాయక సంచాలకులు టీవీ నాగపద్మిని, మాట్లాడుతూ భూసార పరీక్ష వలన కలుగు ఉపయోగాలు, మట్టి నమోనా సేకరణ, భూసార పరీక్ష ఫలితాలపై ఏరువులు వాడు విధానం, మట్టి నమూనా సేకరణ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తొలకరి వర్షాలు పడినప్పుడు లోతు దుక్కులు దున్నుకోవడం వలన కలుగు ప్రయోజనాలు గురించి వివరించారు అనంతరం ఖరీఫ్ వేరుశనగ పంట మొదట విత్తన శుద్ధి నుంచి పంట కోత దశ వరకు తెలుసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు గురించి తెలిపారు, చౌడభూములను పంట భూములుగా మార్చుకోవడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు, వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వివిధ పంటలలో సమగ్ర ఎరువులు యాజమాన్యం,సమగ్ర సస్య రక్షణ, సేంద్రియ మరియు జీవన ఎరువులు వాడకం వాటి ప్రయోజనాల గురించి తెలిపారు, రైతు ప్రత్యక్షంగా మట్టి నమూనా విధానాన్ని సేకరించి చూపారు, ఈ కార్యక్రమంలో టి పుత్తూరు సర్పంచ్ రవీంద్రారెడ్డి, జిల్లా వనరుల కేంద్రం నగిరి వ్యవసాయ విస్తరణ అధికారి సిఎస్ మోక్షేశ్వరి, తనూజ్ కుమార్, సిబ్బంది శ్రీధర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పౌష్టికాహారం అవసరం



**పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 22. :**

అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అవసరం అని ఐ సి డి ఎస్ సి డి పి ఓ ఉమామహేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం దిగొచ్చావలి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. చిన్నారులు బాలింతలు గర్భిణీలు ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పోషక విలువలతో కూడిన పౌష్టిక అహారం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను సూచించారు. పూర్వ ప్రాథమిక పాఠశాలలకు అంగన్వాడీ పిల్లలను ఆటపాటలతో కూడిన విద్యను అభ్యసించడం వల్ల వారిలో పాఠశాల పట్ల అవగాహన, ఆసక్తి పెంపొందించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సాయి లక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ పై ఎపిఓ దాడి - పోలీసులకు ఫిర్యాదు

**పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 22. :**



మండల కేంద్రమైన పెళ్ళకూరులోని ఉపాధి హామీ పథకం కార్యాలయంలో మంగళవారం పునబాక ఫీల్డ్ అసిస్టెంట్ చంద్ర పై ఆ శాఖ ఏపీఓ దయానంద్ దాడికి పాల్పడ్డాడు. బాధితుని కథనం మేరకు వివరాలు. మస్తుల రికార్డులో సంతకాల విషయమై ఏపీవో తిరస్కరించడంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఏపీఓ చేతిలో ఉన్న క్యారియర్ బాక్స్ తో దాడి చేయడంతో ఫీల్డ్ అసిస్టెంట్ చంద్ర తలపై రక్త గాయాలైనాయి. స్థానికులు హుటాహుటిన పెళ్ళకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యం కోసం నాయుడుపేటకు తరలించారు. బాధితుని ఫిర్యాదుతో పెళ్ళకూరి ఎస్సై కే నాగరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పూతలపట్టు జనసేన నాయకులు

**ఐరాల ఏప్రిల్ 22 స్వర్ణ సాగరం :**



ఐరాల మండలం జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ కి జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య ఆధ్వర్యంలో పూతలపట్టు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ ఆయనకు కలియుగదైవం ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ,జనసేన పార్టీకి ఆయన సేవలు ఇలాగే కొనసాగాలని, పార్టీలో , ప్రభుత్వంలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆ దేవదేవున్ని ప్రార్థిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదమరి మండల అధ్యక్షులు కుమార్ , ఐరాల మండల అధ్యక్షులు పురుషోత్తం , జనసేన సీనియర్ నాయకులు నానబాల లోకేష్ , జనసైనికులు ప్రభాకర్ ,కిషోర్ జనసైనికులు వీర మహిళలు పాల్గొనడం జరిగింది.

# కాణిపాక వారి నిత్య అన్నదానం ట్రస్టుకు విరాళం

### 1,01,322 రూపాయలు ఆలయ అధికారులకు అందజేసిన శ్రావణి ఆల్కో బ్రీవ్ ప్రైవేట్ లిమిటెడ్ చంద్రారెడ్డి

**కాణిపాకం ,ఏప్రిల్ 22 స్వర్ణ సాగరం :**



కాణిపాకం స్వామివారి అన్నదానం ట్రస్ట్ కు కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న ఈ ఒక్కరోజు నిత్య అన్నదానం ట్రస్టుకు విరాళం – 1,01,322 రూపాయలు, దాత – శ్రావణి ఆల్కో బ్రీవ్ ప్రైవేట్ లిమిటెడ్. చంద్రారెడ్డి , వారి కుటుంబ సభ్యులు హైదరాబాద్ వాస్తవ్యులు, ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి తీర్థప్రసాదాలు అందజేసిన సూపర్డెంట్ కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

# ప్రమాదవశాత్తు మరణించిన టిడిపి మాజీ వైస్ ఎంపీపీ ధనంజయ నాయుడు



**ఐరాల ,ఏప్రిల్ 22 స్వర్ణ సాగరం :**

ఐరాల మండలం ప్రమాదవశాత్తు మరణించిన ఐరాల మండలం టిడిపి పార్టీ మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ నాయుడు. ఐరాల మండలం పొలకల వద్ద ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ప్రమాదంలో మరణించిన ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ నాయుడు మరణించారు ఇతని వయసు 54 సంవత్సరాలు నాంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి, భార్య, ఒక కూతురు, ఇద్దరు కొడుకులు ఉన్నట్టు, ముగ్గురు చదువుతున్నట్లు ,ఐరాల ఎస్ఐ నరసింహులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## తీసుకున్న అప్పు రూ 60 లక్షలు చెల్లించాలంటూ 5రోజులుగా నిరసన



**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 22 :**

తమ వద్ద అప్పుగా రూ 60 లక్షలు అప్పుగా తీసుకుని ఇవ్వకుండా ఉండడంతో అప్పు తీసుకున్న వ్యక్తి కుటుంబం వద్ద గత ఐదు రోజులుగా నిరసన చేస్తున్న బాధిత కుటుంబ వివరాలివి.ఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామానికి చెంది ప్రస్తుతం నెల్లూరు మూలా పేట లో నివాసముంటున్న గండవరం సంధ్య ఆమె భర్త అనిల్ తో కలిసి మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. గత పది సంవత్సరాలు కిందట తమ ఇంటిని తాకట్టు పెట్టి రూ అరవై లక్షలు అప్పుగా తీసుకున్నారని తెలిపారు. అవి చెల్లించకపోవడంతో తమ ఇల్లు తాకట్టులో ఉండి వేలంపాటకు వచ్చిందన్నారు. తీసుకున్న అప్పు చెల్లించకపోవడంతో తాము శాంతియుతంగా నిరసన చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని స్పందన ద్వారా పోలీసుల దృష్టికి తెచ్చినట్లు తెలిపారు ఈ విషయాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తెచ్చామని తెలిపారు.

## పెనుగడ్డం అంగన్వాడి పరిధిలో పోషణ పక్వాడ కార్యక్రమం ..



**ఏర్పేడు స్వర్ణ సాగరం:-**

ఏర్పేడు మండలం రావిళ్ళ వారి కండ్రిగ సచివాలయం పరిధి నందు పెనుగడ్డం చెన్నంపల్లి గ్రామాలు లో అంగన్వాడీలు కలిసి పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి మండల కోఆర్డినేటర్ సుభాష్ చంద్రయ్య మాట్లాడుతూ అంగనవాడిలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు అంగనవాడికి వచ్చే పిల్లలు ప్రభుత్వ అందించే పౌష్టికాహారం పాలు గుడ్లు తీసుకోవాలని ఇంటి పెరటి వద్ద లభించే ఆకుకూరలు మునగాకు, పండ్లు తీసుకొని రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సరస్వతి, అంకమ్మ రేవతి శారద అలాగే ప్రగతి సంస్థ కార్యకర్త సుమలత ఎంఐఎస్ కోఆర్డినేటర్ మంజుష గారు హాజరవడం జరిగింది.

## వరల్డ్ ఎర్త్ డే సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**ఏర్పేడు స్వర్ణసాగరం :-**

ఏర్పేడు మండలం పాపానాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ వరల్డ్ ఎర్త్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణం పైన వాతావరణం కాలుష్యం పైన అవగాహన కలిగి ఉండి చెట్ల పంపకం చేపట్టాలని పిలుపునిచ్చారు ప్రగతి స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మన అందరి పైన ఉందని చెట్ల పెంపకం విరివిగా చేపట్టాలని ఈ సందర్భంగా విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు స్వప్న ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ మంజుష సిబ్బంది సుమలత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యంలో నాల్గవ స్థంభం మీడియా







సమాజాన్ని ముందుకు తీసుకువెళ్ళే మార్గదర్శకులుగా భాద్యత తో పని చేయాలి

ఈ సంవత్సరం మెరిట్ సాధించిన జర్నలిస్ట్ ల పిల్లలకు రూ.2 లక్షల ఆర్థిక సహాయం

:జిల్లా ఇంచార్జ్ మంత్రి

పాత్రికేయ వృత్తి చాలా పవిత్రమైనది . . సమాజ హితం కోరి పని చేయండి

ఒత్తిడి లేకుండా పూర్తి స్వేచ్ఛతో పని చేయాలి

పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

: జిల్లా కలెక్టర్

వాస్తవాలను ప్రచురించడం ద్వారా పాత్రికేయుల విలువలు పెరుగుతాయి

భయం, పక్షపాతం లేకుండా కులం, పార్టీచూడకుండా వార్తలు ప్రచురించే స్వేచ్ఛ పాత్రికేయులకు ఉండాలి

: చిత్తూరు ఎం ఎల్ ఏ

సమాజాన్ని మేల్కొల్పే వ్యవస్థ పత్రికా రంగం

పాత్రికేయ రంగం లో కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలు రానున్న రెండు దశాబ్ధాల కాలం వరకు పాత్రికేయులకు రక్షణ కవచంగా పని చేస్తుంది

పత్రికా రంగాన్ని సమాజం గొప్పగా చూస్తుంది

:పూతలపట్టు ఎం ఎల్ ఏ

**శ్రీరంగరాజపురం: స్వర్ణ సాగరం: ఏప్రిల్ (22) :**

ప్రజాస్వామ్యంలో నాల్గవ స్థంభం మీడియా అని, సమాజాన్ని ముందుకు తీసుకువెళ్ళే మార్గదర్శకులుగా భాద్యత తో పని చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జెడ్పి సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చిత్తూరు జిల్లా శాఖ నాల్గవ మహా సభలు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు, పూతలపట్టు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్, కె. మురళి మోహన్, ఏపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ప్రెసిడెంట్ వెంకట రావ్,జనరల్ సెక్రటరీ ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు జయరాజ్,జిల్లా అధ్యక్షులు బి.ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సలీంభాష, ఏపిబిజెఏ (ఎలక్ట్రానిక్ మీడియా) జిల్లా అధ్యక్షులు చాలా జయచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి సి.నీరజాక్షులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ మీడియా వృత్తి చాలా మహోన్నతమైన వృత్తి అని, చాలా మంది కార్గిల్ లాంటి క్లిష్ట పరిస్థితులలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చారన్నారు. లాభాపేక్ష లేకుండా సమాజం పట్ల అవగాహన కలిగి, ప్రేమతో సేవలందిస్తున్నారన్నారు. సమాజాన్ని ముందుకు నడిపించడం లో మార్గదర్శకులుగా ఉండాలని సూచించారు. ఈ సంవత్సరం మెరిట్ సాధించిన జర్నలిస్ట్ ల పిల్లలకు తన వంతు సహాయంగా రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. వార్తలు ప్రచురించే ముందు క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తెచ్చేలా వార్తా ప్రసారాలు ఉంటే ప్రజలలో విశ్వసనీయత పేరుగుతుందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రభుత్వం తో కలసి పని చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాత్రికేయులకు గృహ నిర్మాణం, హెల్త్ కార్డులను సమకూరుస్తున్నారని, మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను పాత్రికేయులకు అందించడంలో ప్రభుత్వం ముందుంటుందన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాత్రికేయులు ఒత్తిడులు లేకుండా పూర్తి స్వేచ్ఛతో పని చేయాలని, ఖచ్చితమైన సమాచారంతో వాస్తవాలను ప్రజల ముందుంచాలని తెలిపారు. సామాన్య ప్రజలు సమాచారం కొరకు వార్తా పత్రికలు, న్యూస్ ఛానల్స్ ను ఆశ్రయిస్తుంటారని, పూర్తి సమాచారంతో వార్తా ప్రసారాలు చేయాలని కోరారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకువచ్చి పరిష్కారం చూపేలా వార్తలు ఉండాలని సూచించారు. పాత్రికేయ వృత్తి చాలా పవిత్రమైనదని, పారదర్శకంగా సమాజ హితం కోసం పని చేయాలని తెలిపారు. పత్రికారంగంలో సముచితమైన విమర్శలు అవసరమని, సమాజం లోని సమస్యలను అర్థవంతంగా తెరపైకి తీసుకురావలన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కోరారు. చిత్తూరు శాసన సభ్యులు మాట్లాడుతూ సమాజంలో జరిగే విషయాలను వాస్తవంగా ప్రచురించడం ద్వారా పాత్రికేయుల విలువలు పెరుగుతాయని, నియోజకవర్గంలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత వరకు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని జర్నలిస్ట్ లకు గృహాల మంజూరు విషయాన్ని అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతానన్నారు. భయం పక్షపాతం లేకుండా, కులం, పార్టీలకు అతీతంగా వార్తలను ప్రచురించే స్వేచ్ఛ పత్రికారంగానికి ఉండాలన్నారు. పాత్రికేయులకు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటానన్నారు.పూతలపట్టు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొల్పడంలో పత్రికా రంగం ముందుండాలని, సమాజం లోని వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలని తెలిపారు. జర్నలిస్ట్ ల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భాద్యతతో వ్యవహరిస్తున్నారన్నారు. పాత్రికేయ వ్యవస్థలో కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలు రానున్న రెండు దశాబ్దాల కాలం వరకు పాత్రికేయులకు రక్షణ కవచంగా పని చేస్తుందన్నారు. పాత్రికేయులను సమాజం గొప్ప దృషితో చూస్తుందన్నారు. వ్యవస్థలు గాడితప్పే సమయంలో మీడియా వ్యవస్థ దారిలో పెట్టిన సందర్భాలు ఉన్నాయన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి వెనకడుగు వేయబోయనని తెలిపారు. నిజాన్ని నిర్భయంగా వెలికితీయడంలో పత్రికా రంగం స్వేచ్ఛగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా చిత్తూరు శాసన సభ్యులు తన సొంత నిధులతో 400 మంది పాత్రికేయుల హెల్త్ ఇన్సూరెన్స్ కు సంబంధించిన మొత్తం రూ.5,20,000 కు సంబంధించిన మెగా చెక్కు ను పాత్రికేయులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో అతిథులను సన్మానించి మెమెంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పోటు గారి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# మనం భూమిని కాపాడితేనే మన భవిష్యత్ భద్రం



**మన శక్తి - మన గ్రహం**

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 22 :**

ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా కనిగిరి పట్టణంలోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల నందు మంగళవారం కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి అధ్యక్షతన కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.2025 ప్రపంచ ధరిత్రి దినోత్సవం థీమ్ "మన శక్తి, మన గ్రహం" అని ఈ థీమ్ మన సమాజంలో సూక్ష్మ స్థాయిలో అవగాహన కలిగిస్తూనే మన గ్రహాన్ని పర్యావరణ సమస్యల నుండి రక్షించుకునే బాధ్యతను మనమందరం తీసుకోవాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ పిలుపునిచ్చారు.భూమి దినోత్సవం రోజున మనందరి బాధ్యత భూమిని కాపాడటమేనని అన్నారు.మానవుడు తన జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవాలని ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడమే తొలి అడుగని ఇంట్లోనే మొదలుపెట్టి ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలను అన్వేషించాలని కోరారు. జల వనరులను కలుషితం చేయడం ఎక్కడకక్కడ చెత్త పారవేయడం వంటివి కూడా భూమి స్వభావాన్ని ప్రభావితం చేస్తున్నాయని మనం తీసుకునే ఆహారం, త్రాగునీరు వంటి ప్రధాన అవసరాలన్నీ ఈ భూమే సమకూరుస్తుందిని అన్నారు.ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ భూమిని కాపాడుకొనే దిశలో వాతావరణ మార్పు,కాలుష్యం నివారణ,అడవుల పెంపకం,జీవవైవిధ్యం పై అవగాహన కలిగించారు. విద్యార్థులు భూమి తల్లికి ఏ స్థాయిలోనైనా ప్రయోజనం చేకూర్చే కార్యకలాపాలను నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరసనకారుల ద్వారాకుటుంబానికి ఇబ్బందులు

**చింతోపుకుటుంబ సభ్యుల ఆవేదన**

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 22 :**

తమ ఇంటి ముందు గత ఐదు రోజులుగా నిరసనలు చేస్తున్నగండవరం సంధ్య కుటుంబబీకుల కారణంగా తాము ఇంట్లో నుంచి బయటకు రాలేక అనేక అగచాట్లు పడుతున్నట్లు మండలంలోనిచింతోపు సర్పంచ్ మల్లికార్జున్ కోడళ్ళు మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు తమ మామతీసుకున్న అప్పువిషయంతమకు తెలియదన్నారు.ఇంట్లో మగవారు ఎవరూ లేకపోయినప్పటికీతమ ఇంటి వద్ద నిరసన చేయడం పట్ల ఆందోళన వ్యక్తంచేశారుచేశారు.తాము ఇంట్లో నుంచి బయటకు రావాలంటే భయంగా ఉందని తమను బూతు మాటలతో వేధిస్తున్నారని తెలిపారు.చిన్నపిల్లలు ఓ వృద్ధురాలు గర్భిణీ ఆయన మహిళా ఇంట్లో ఉన్నారని కనీసం వైద్యశాలకు పోవాలన్నా కనీస వస్తువులు పాలు వగైరాలకోసం బయటికి రాలేకపోతున్నామన్నారు బయటికి రాలేకపోతున్నామన్నారు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు బయటికి రాలేకపోతున్నామన్నారు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు ఈ విషయమై తోటపల్లి గూడూరు పోలీస్ స్టేషన్కు వచ్చిన నెల్లూరు రూరల్ డిఎస్పి శ్రీనివాసరావును ఈ విషయమై ప్రశ్నించగాన్యాయ



పరంగా పరిష్కరించుకోవలసిన విషయాన్ని ఇంటి వద్ద నిరసనలకు దిగడం చట్టవిరుద్ధమన్నారుఈ విషయమై పూర్తి విచారణ చేయాలని ఎస్సై వీరేంద్రబాబును ఆదేశించారు

# పిఠాపురంలో దళితులను గ్రామ బహిష్కరణ చేయడం సిగ్గుచేటు.

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 22 :**

దళితులను పిఠాపురం నియోజకవర్గంలో మల్లం గ్రామంలో గ్రామ బహిష్కరణ చేయడం సిగ్గుచేటని దళిత ప్రజాసంఘాలు ముక్తకంఠంతో ఖండించారు రాష్ట్రంలో కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక దళితులపైన దాడులు గ్రామ బహిష్కరణలు అధికమైనయని అన్నారు ప్రజాస్వామ్య దేశంలో గ్రామ బహిష్కరణ చేయటం అంటే రాజ్యాంగాన్ని ఏ మేరకు అమలు చేస్తున్నారు తెలుస్తుందని అన్నారు.ఒక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గం లో దళితులను గ్రామ బహిష్కరణ చేస్తే కనీసం నోరెత్తి కూడా లేని దుస్థితిలో ఉన్నారని ఇంతటి దౌర్భాగ్యం ఏ రాష్ట్రంలో లేదని వారన్నారు ఆ గ్రామంలో పల్లం సురేష్ అనే వ్యక్తి కరెంటు పనులు చేస్తూ షాక్ తో చనిపోతే గ్రామ పెద్దలే తీర్మానం చేసి రెండు లక్షల 75 వేలు ఇస్తామని చెప్పి, మళ్లీ వారికి ఇచ్చేది ఏమిటి దళితులకు చెప్పి ఆ గ్రామంలో ఉండే దళిత ప్రజలకు త్రాగునీరు టీ టిఫిన్ నిత్యవసర సరుకులు వంటివి ఇవ్వమని చెప్పటం ఏమిటని నేటి సమాజం ఆటవికం వైపు నడుస్తున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయని వారన్నారు దళితులకు గత ప్రభుత్వం అనేక అవమానాలు అవాంతాలు జరుగుతుంటే తెలుగుదేశం పార్టీని గెలిపించిన పుణ్యానికి ఇటువంటి దురాగతం ఏమిటని వారన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య, దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, మాలల ఐక్యవేదిక నాయకులు శాంతరాజు, ప్రముఖ న్యాయవాది చింతకుంట్ల కిషోర్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ దమ్ము చెన్నకేశవులు, చేతి వృత్తుదారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాషా, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజకవర్గం కన్వీనర్ దమ్ము వెంకటేష్, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు కోటికల బాలబాదుర్ల, కుందుర్తి వెంకటేశ్వర్లు, సర్పంచ్ దమ్ము వెంకటయ్య, జొన్నలగడ్డ ధర్మేంద్ర, పరశురాం, కుడారి కొండయ్య, కొటికల సురేంద్ర, ఆత్మకూరు బాలయ్య, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ గ్రామీణ ఉపాధి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి.



## బడుగు వెంకటేశ్వర్లు

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 22 :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేసినటువంటి కూలీలకు 10 వారాలుగా పెండింగ్ బిల్లులు చెల్లించలేదని వెంటనే బిల్లులు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండలం రెడ్డి గారి పల్లి గ్రామ వ్యవసాయ కూలీలతో ప్లే కార్డులు ప్రదర్శిస్తూ పని ప్రదేశంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు ఉపాధి హామీ చట్టం పారు బకాయి 25 కోట్లు చెల్లించాల్సి ఉందని ఈ మొత్తం గ్రామీణ ప్రాంతంలో ఉపాధి చట్టంలో పనిచేసినటువంటి కూలీలకు ఆరువారాల నుండి పది వారాల వరకు బిల్లులు ఆగిపోయినాయి అని తెలిపారు పనిచేసిన వారం చివరి రోజులో బిల్లు చెల్లించాలని చట్టం చెబుతుంటే ఆ చట్టాన్ని నీరు కార్చి బకాయిలు పేరుకుపోయేలాగా పాలకవర్గాలు చేయటం అత్యంత దారుణమైన విషయమన్నారు. పార్లమెంటులో చేసిన చట్టం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత నుండి తప్పుకుంటుందన్నారు ఉపాధి చట్టానికి ప్రతి సంవత్సరం బడ్జెట్లో కోతలు పెడుతూ సక్రమంగా నిధులు కేటాయించకుండా కూలీల నోట్లో మట్టి కొట్టే కార్యచరణకు సిద్ధపడుతుందన్నారు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం పూర్తిగా దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందని ప్రకృతి సహకరించడం లేదని నీటిపారుదల కింద ప్రాజెక్టు పరిధిలో లేని పశ్చిమ ప్రకాశం ఉపాధి పని తప్ప వేరే పనులు లేవన్నారు ఉపాధి పని సక్రమంగా అమలు చేయకపోతే కూలీలు బస్సులు ఉండాల్సి వస్తుందని తెలిపారు. పనిచేసిన కూలీలకు వెంటనే బకాయిలు చెల్లించే విధంగా ప్రభుత్వం చొరవ చేయాలని విజ్ఞప్తి చేశారు పని ప్రదేశాలలో మౌలిక వసతులు పనిముట్లు భీమా సౌకర్యం లాంటివి కల్పించి కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో ఇస్తున్నటువంటి తట్ట బుట్ట గడ్డపార చెలగా పోరా బాడుగలు రవాణా చార్జీలు నీటి చార్జీలు చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు మెట్లు కోటపాటి మోహన్ రెడ్డి గాదె వెంకటరామయ్య గుమ్మా నాగరాజు గాయం తిరుపతిరెడ్డి రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగనవాడి కేంద్రాల్లో పౌష్టికాహార వారోత్సవాలు





**పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 22 :**

పూతలపట్టు మండల కేంద్రంలో 1000 రోజుల సంరక్షణతోనే పిల్లల సమగ్ర అభివృద్ధి సాధ్యమని సిడిపిఒ నిర్మల తెలిపారు.పోషణ్ – బి, పడాయి–బి కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రం లో సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసనలు జరిపించారు. అంగన్వాడీ కేంద్రాలు సరఫరా చేసే పౌష్టికాహారం తప్పక భుజించాలని, గర్భవతులు తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తినాలని సూచించారు. అంగన్వాడి వర్కర్లకు దీనిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐరాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని నిర్మల పూతలపట్టు ఎంఈఓ సూపర్వైజర్ భారతి అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్దే చంద్రన్న ప్రభుత్వ ధ్యేయం...ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం





**బుచ్చి నాయుడు కండ్రిగ స్వర్ణ సాగరం ఏప్రిల్ 22. :**

35 లక్షల సిమెంట్ రోడ్లు ప్రారంభం...వెస్ట్ వరత్తూరులో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డికి ఎమ్మెల్యే ఘన స్వాగతం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్దే ధ్యేయంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు.మంగళవారం ఉదయం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుచ్చినాయుడు కండ్రిగ మండలం కారణి మిట్టకు విచ్చేసిన ఎమ్మెల్యే ఆదిమూలంకు కార్తీక్ నాయుడు గ్రామస్తులతో కలిసి ఘన స్వాగతం పలికారు. మహిళలు ముగ్గులు వేసి పూలు చల్లుతూ, హారతులతో స్వాగతం పలికారు.. తదనంతరం 35 లక్షల సిమెంట్ కాంక్రీట్ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన డి.ఎస్.పి నరసింహమూర్తి ఎమ్మెల్యే సాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన



సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు, పశువుల షెడ్లు, పశువులకు త్రాగునీటి తొట్టెలు నిర్మాణం ఉవ్వెత్తున జరుగుతున్నాయన్నారువీటితో పాటు ప్రస్తుతం స్మశానాల అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తమ గ్రామాల్లోని స్మశానాల అభివృద్ధికి ఎంపీడీఓ, ఉపాధి హామీ పథకం అధికారుల ద్వారా ప్రతిపాదనలు పంపితే వెంటనే ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు.ఈ అవకాశాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందేరి పద్మ మునికృష్ణమ నాయుడు, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ కన్నయ్య నాయుడు, కార్తీక్ చౌదరి,మునిచంద్ర నాయుడు,రవి నాయుడు,బట్టా రమేష్ యాదవ్, కనమనం బేడు మధు నాయుడు,మాజీ జడ్పీటీసీ వీరారఘువులు,%వఇ% సర్పంచ్ మనోహర్, వెంకటరత్నం, కారణమిట్ట గ్రామస్తులు,బుచ్చినాయుడు కండ్రిగ మండలానికి చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈదూరుజడ్పీ హైస్కూల్లో పూర్వ విద్యార్థులకు సన్మానం



**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 22 :**

మండలంలోని ఈదూరుజడ్పీ హైస్కూల్ కు చెందిన పూర్వ విద్యార్థులనుపాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలన మంగళవారం పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.ప్రధానోపాధ్యాయులు భాస్కరయ్య ఉపాధ్యాయ సిబ్బంది వీరిని సాదరంగా ఆహ్వానించి సన్మానించారు సన్మానించారు పాఠశాలకు చేసిన కృషిని దాతల సహాయాన్ని అభినందించారుఈ సందర్భంగా పూర్వ విద్యార్థి పచ్చామధునుఘనంగా సన్మానించి చేసినసేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దాతలు ఉపాధ్యాయులున్నారు

# పాఠశాల ఎదుట తల్లిదండ్రులు ఆందోళన



**పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 22. :**

మండలంలోని చెన్నప్ప నాయుడుపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎదుట మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. గ్రామంలోనీ దళిత కాలనీలో ఉన్న పాఠశాలను కిలోమీటర్ దూరంలో ఉన్న మరో పాఠశాలకు మార్పు చేస్తున్నట్లు అధికారులు చర్యలు చేపట్టారు. అందువల్ల విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఎదుట ఆందోళన దిగారు. పాఠశాలను మార్పు చేయడం వల్ల ప్రతిరోజు పిల్లలు రెండు కిలోమీటర్లు నడవాల్సిన భారం ఏర్పడుతుందని, తద్వారా చదువులు కుంటుపడతాయని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చేశారు. పాఠశాలను దళిత కాలనీలోనే కొనసాగించాలని మార్చేందుకు ప్రయత్నిస్తే ఆందోళన తీవ్రం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ స్వప్న, రమణయ్య విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు పాల్గొన్నారు.

# శ్రామిక నగర్ లోపర్యటించిన జనసేన నేత బొబ్బేపల్లి

**పొదలకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 22 :**



శ్రామిక నగర్ లో నివసిస్తున్న గిరిజనుల గురించి గత ఐదేళ్లు ఎవరు కూడా పట్టించుకున్న పరిస్థితి లేదని వాళ్లకి స్థలాలు ఉన్న వాటికి పట్టాలు లేకపోయినా ఎవరు కూడా స్పందించలేదని సర్వేపల్లి జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడువాపోయారు. కూటమిలో భాగంగా ఇది మంచి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం పేదల సమస్యలను తీర్చే ప్రభుత్వం కాబట్టి అట్టడుగున ఉన్న గిరిజనుల యొక్క సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని చెప్పి హామీ ఇవ్వడంతో పాటు ఎవరికైతే ఇళ్ల పట్టాలు లెక్క ఇబ్బంది పడుతున్నారో వారికి స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పట్టాలు గృహాలు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయంతో పాటు పెన్షన్ రానివారికి పెన్షన్ ఆధారం రేషన్ లేని వారికి రేషన్ కార్డులు ఇప్పిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పినిశెట్టి మహేష్, సందూరి శ్రీహరి, చల్లా చెంచయ్య, మణి ,పొదలకూరు మండల నాయకులు బండి మనోజ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమ నేత, నిస్వార్ధ సేవకుడు కామ్రెడ్ హనీఫ్- సీపీఐ నేత వై రవీంద్ర బాబు.

## కామ్రేడ్ సయ్యద్ హనీఫ్ వర్ధంతి పురస్కరించుకుని మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ, ఆల్పాహారం ఏర్పాటు.

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 22 :**

తాను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతాల కోసం తుది శ్వాసవరకు పనిచేసిన ప్రజా ఉద్యమనేత నిస్వార్ధ ప్రజా సేవకుడు కామ్రెడ్ సయ్యద్ హనీఫ్ అని జిల్లా కార్యదర్శి సభ్యులు వై రవీంద్రబాబు అన్నారు.కామ్రెడ్ సయ్యద్ హనీఫ్ 34వ వర్ధంతి వేడుకలను మంగళవారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు.స్థానిక 10వ వార్డులోని హనీఫ్ స్థూపం వద్ద డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మేజర్ గ్రామ పంచాయతికి ఉప సర్పంచ్‌గా 20 ఏళ్లు పనిచేసిన కామ్రెడ్ హనీఫ్ ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారన్నారు.తన హాయంలో చేసిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నేటికి పట్టణంలో ఆనవాళ్లుగా ఉన్నాయని గుర్తు చేశారు. ఎన్ని వత్తిళ్లు వచ్చిన ఎన్ని బెదిరింపులు చేసినా ఎందరో ప్రలోభాలు పెట్టినా తలవొగ్గక కడ శ్వాస వరకు కమ్యూనిస్టుగానే జీవించిన హనీఫ్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసీన్, రైతు సంఘం మండల కార్యదర్శి గుజ్జుల బాలిరెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతల ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ పవన్ కళ్యాణ్‌లు మాట్లాడుతూ కామ్రెడ్ హనీఫ్ కార్మిక నేతగా, రైతు, కూలి నేతగా ప్రజా పక్షాన



అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. దున్నేవాడికే భూమి నినాదంతో కనిగిరి, పీసీపల్లి, సీఎస్‌పురం, మండలాల్లో అనేక భూ పోరాటాలు చేశారన్నారు. భూ ఉద్యమాలతో 3 వేల ఎకరాలను పేదలకు పంచేందుకు హనీఫ్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. సాగర్ కుడికాలువ సాధన, కనిగిరికి వెలిగొండ జలాలల సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో హనీఫ్ క్రియాశీలకంగా పనిచేశారన్నారు.నేటి తరం యువతకు హనీఫ్ జీవితం ఆదర్శనీయమన్నారు. తొలుత సీనియర్ నాయకులు ఎస్‌డీ షౌకత్ అలీ జెండాను ఆవిష్కరించారు.

**పలు సేవాహిత కార్యక్రమాలు** ....కామ్రెడ్ హనీఫ్ వర్ధంతి వేడుకల సందర్భంగా వారి కుటుంబసభ్యులు, పలు సేవాహిత కార్యక్రమాలు చేపట్టారు. మున్సిపల్ కార్మికులకు, పేదలకు దుప్పట్లు పంపిణీ, ఆల్పాహారం ఏర్పాటు, మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గూడూరి అబ్రహం లింకన్, చింతం శ్రీను, మాజీ కౌన్సిలర్లు ఎస్‌డీ జిలాని, సయ్యద్ నాయబ్ రసూల్,పచ్చవ శేఖర్, ఎల్‌ఐసీ నారాయణ, చెరుకూరి చిన కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంఘ సభ్యత్వం తీసుకోండి కుటుంబ భరోసా పొందండి




## మోతిలాల్ సాయికుమార్

**స్వర్ణ సారం డోర్నకల్ ఏప్రిల్ 22 :**

తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె హుస్సేన్ ఆధ్వర్యంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కుటుంబ భరోసా కల్పించడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లో సభ్యత్వం లేని ప్రతి సభ్యుడు సభ్యత్వం తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ సంఘ కార్యవర్గ సభ్యుడు బానోత్ మోతిలాల్ మండల ఫోటోగ్రాఫర్ కొలిపాక సాయికుమార్ కోరారు . మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని యామిని డిజిటల్ స్టూడియోలో మాట్లాడుతూ ఫోటోగ్రఫీ ఒక మధురమైన కల నేటి యువత ఉన్నతమైన చదువులు చదివి ఉద్యోగాలు లేక ఫోటోగ్రఫీ రంగాన్ని వృత్తిగా జీవనం సాగిస్తున్నారు , నూతనంగా ఎన్నికైన మహబూబాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షుడు లక్ష్మణ్ . జిల్లా అధ్యక్షుడు సుభాష్ గతంలో సభ్యత్వం 5 వేలు ఉండగా నూతన జిల్లా కమిటీ 3 వేల రూపాయలకే లైఫ్ సభ్యత్వం ఇస్తున్నారు సభ్యత్వం లేని ప్రతి ఫోటోగ్రాఫర్ సభ్యత్వం తీసుకొని కుటుంబ భరోసా పొందాలని ఈనెల 30వ తారీకు చివరి గడువు ఉంటుందని డోర్నకల్ మండల ఫోటోగ్రాఫర్లు సభ్యత్వం లేని వారు తప్పనిసరిగా సభ్యత్వం తీసుకొని మన తర్వాత భరోసా పొందాలని సాయికుమార్ మోతిలాల్ కోరారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన ఉపేందర్. రేపాకుల రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఏర్పేడు తహసిల్దార్ కార్యాలయంలో చలివేంద్ర ఏర్పాటు







**ఏర్పేడు స్వర్ణ సాగరం:-**

మండల కేంద్రం ఏర్పేడు తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం కార్యాలయం పనుల నిమిత్తం వచ్చేవారి దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేశారు అని తహసీల్దార్ అన్నారు.వేసవి కాలం కావడంతో ఆయా పనుల నిమిత్తం వచ్చేవారికి ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతున్నట్లు స్థానికులు తెలిపారు....

# వడుసలమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్ ఎల్ ఈరలక్కప్ప



**మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 22 :**

మడకశిర నియోజకవర్గం హరే సముద్రం గ్రామంలో వెలిసిన మారెమ్మ వడుసలమ్మ ఉత్సవాలలో పాల్గొన్నా మడకశిర నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఈ సందర్భంగా అమ్మ వారికీ ప్రత్యేక పూజలు జరిపించారు. మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు. అనంతరం దేవస్థానం పూజారులు ఈరలక్కప్పకు శాలువాలు కప్పి పూలమాల వేసి సన్మానించి దీవించారు. తదినంతరం సర్పంచ్ కరియన్న నివాసంలో విందు భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కరియన్న, లక్ష్మి నారాయణ, నరసింహ, రంగనాథ్, అంజలి, ఈశ్వర్, వైయస్సార్ పార్టీ స్థానిక నాయకులు కార్యకర్తలు లీడర్స్ పాల్గొన్నారు.

# విద్యా వెలుగులతో పేద విద్యార్థుల భవితకు బాటలు.

## ఎం. వెంకటేశ్వరరావు, మాధురి దంపతుల సేవలు ఆదర్శనీయం..

**కోవూరు, స్వర్ణసాగరం, ఏప్రియల్ 22:**

నిరుపేద విద్యార్థుల జీవితాల్లో విజ్ఞానపు కాంతులు నింపుతూ, వారి బంగారు భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్న పారిశ్రామికవేత్త ఎం. వెంకటేశ్వరరావు, ఆయన భార్య మాధురి ఆదర్శ దంపతులుగా నిలుస్తున్నారు. మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలైన ఎంపీపీ ఎస్ అరుంధతి వాడ, ఎంపీపీ ఎస్ శ్రీనివాసపురం, ఎంపీపీ ఎస్ పడుగు పాడు ఎస్సీ, ఎంపీపీ ఎస్ చుండుగుంటల విద్యార్థులకు వారు ప్రతి సంవత్సరం తమ ఎంవిఆర్ లాజిస్టిక్స్ ద్వారా సొంత ఖర్చులతో అంగరంగ వైభవంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఈ వేడుకలను నిర్వహించడం వారి కి విద్యార్థుల పట్ల వారికున్న అపారమైన ప్రేమను, బాధ్యతను చాటుతోంది.ఈ సంవత్సరం జరిగిన వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఓఎస్డీ పెంచల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల ఇంచార్జ్ మల్లా రెడ్డి విద్యార్థులను అభినందించి, వివిధ పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఓఎస్డీ పెంచల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అంతేకాకుండా, వారి భవిష్యత్తు ఎలా ఉండాలో స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.




**ఎం ఎం వి ఆర్ దంపతుల దాతృత్వం ఆదర్శనీయం విద్యార్థుల తల్లిదండ్రులు ....**

ఈ వార్షికోత్సవ వేడుకల్లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది పారిశ్రామికవేత్త ఎం. వెంకటేశ్వరరావు, ఆయన భార్య మాధురి చేస్తున్న నిస్వార్థ సేవ గురించి. పేద పిల్లల కోసం సొంత నిధులతో పాఠశాలను నిర్మించడమే కాకుండా, గతంలో ఎందరో నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకుని వారి విద్యాభ్యాసానికి వెన్నుదన్నుగా నిలిచారు. వారి ఈ మానవతా దృక్పథం నిజంగా ప్రశంసనీయం. ప్రతి సంవత్సరం ఎంవిఆర్ లాజిస్టిక్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి పెద్ద ఎత్తున వార్షికోత్సవాలు నిర్వహించడం ద్వారా, వారు పేద విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు. చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి స్ఫూర్తినిస్తున్నారు.పేదరికంలో మగ్గుతున్న విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. జ్ఞానమనే వెలుగు వారి జీవితాల్లో చీకటిని పారద్రోలి, వారికి మంచి భవిష్యత్తును ప్రసాదిస్తుంది. ఎం. వెంకటేశ్వరరావు, మాధురి దంపతులు తమ సేవా కార్యక్రమాల ద్వారా వారి నిస్వార్థమైన కృషి సమాజానికి ఒక ఆదర్శం. వారి దాతృత్వం, విద్యార్థుల పట్ల వారికున్న ప్రేమ చిరకాలం గుర్తుండిపోతుందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.

# ఢిల్లీలో కేంద్రమంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ





## రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులకు సాయం అందించాలని కోరిన సీఎం

**అమరావతి, 22 ఏప్రిల్ 2025 ::**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై కేంద్ర మంత్రులతో మంగళవారం చర్చించారు. విదేశీ పర్యటన ముగించుకుని సోమవారం రాత్రి ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు...నలుగురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. ముందుగా కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ తో భేటీ అయిన చంద్రబాబు జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్ర నిధుల మంజూరుపై చర్చించారు. కేంద్ర పథకమైన జల్ జీవన్ మిషన్ ను రాష్ట్రంలో విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలని భావిస్తున్న ముఖ్యమంత్రి....ఈ పథకానికి నిధుల విడుదలపై కేంద్ర మంత్రితో చర్చించారు. అదే విధంగా రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపైనా కేంద్ర జలశక్తి మంత్రికి వివరించి...ఈ ప్రాజెక్టుకు సాయం చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే కలిగే ప్రయోజనాలు ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. అదే విధంగా కేంద్ర అటల్ భూజల్ యోజన్ కార్యక్రమంపై భేటీలో చర్చించారు. భూగర్భ జలాల వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించిన సిఎం...ఈ కార్యక్రమానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం న్యాయ శాఖా మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ తో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. కర్నూలులో హై కోర్టు బెంచ్ అంశంపై ఆయనతో చర్చించారు. బెంచ్ ఏర్పాటుకు అవసరమైన కార్యాచరణ అమలు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు...అమెరికా సుంకాల కారణంగా రాష్ట్రంలో ఆక్వా రంగంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. భారతదేశ సీ ఫుడ్స్ పై విధించిన 26 శాతం సుంకాలు ఏపీలోని ఆక్వా రంగానికి తీవ్ర నష్టం చేస్తున్నాయని సిఎం వివరించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చించి ఆక్వా రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. దీని కోసం తీసుకోవాల్సిన స్వల్ప కాలిక, మధ్యస్థ, దీర్ఘకాలిక చర్యల గురించి పలు ప్రతిపాదనలు సూచించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ భేటీ లలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు పాల్గొన్నారు.

# సుస్థిరాభివృద్ధి దిశగా విద్యుత్ రంగం

## విద్యుత్ శాఖ మంత్రుల సమావేశంలో కీలక చర్చ

**విజయవాడ, 22 ఏప్రిల్ 2025 :**

ంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హెూటల్లో విద్యుత్ రంగ సంస్కరణలపై వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యుత్ శాఖ మంత్రుల 4 వ సమావేశం మంగళవారం నాడు జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీ పాద యస్సో నాయిక్ అధ్యక్షత వహించారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి విద్యుత్ శాఖ మంత్రులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు.రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకు వెళు న్నట్లు తెలిపారు. డిస్కంలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, సుస్థిరాభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యుత్ రంగంలో కీలక సంస్కరణల అమలుకు నాంది పలికినట్లు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీ పాద యస్సో నాయిక్ మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక స్థితి, యాజమాన్య, నిర్వహణ సమస్యలను అధిగమించడానికి సమన్వయంతో సంస్కరణలు చేపట్టడం ఆవశ్యకమని అన్నారు. దీని కోసం రెగ్యులేటరీ సంస్కరణలు, రుణ పునఃరూపకల్పన, పునరుత్పాదక విద్యుత్ ఇంటిగ్రేషన్, విద్యుత్ స్టోరేజి పరిష్కారాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి విద్యుత్ పంపిణీ వ్యవస్థల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా టారిఫ్ ల సమీక్ష తోపాటు ఏపీటిఈఎల్ లాంటి సంస్థలను శక్తివంతం చేయడం, టారిఫ్ ఆర్డర్లు, నెట్ మీటరింగ్ విధానాలను సరళీకృతం చేయడం లాంటి చర్యలను చేపట్టడం ద్వారా డిస్కంలను నష్టాల బారి నుంచి గట్టెక్కించవచ్చని సూచించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ విస్తరణకు రూపొందించాలని పేర్కొన్నారు. స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించాలని పేర్కొన్నారు. రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరా లాల్ నగర్ మాట్లాడుతూ రాజస్థాన్ లో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా 2025-26 నాటికి 36,700 మెగావాట్ల రూఫ్ టాప్ సోలార్ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే 77 లక్షల మందికి పైగా వినియోగదారులకు నెలకు 150 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడానికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.మహారాష్ట్ర మంత్రి మేఘన సకోరే బోర్డికర్ మాట్లాడుతూ మహావితరణ సంస్థ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందన్నారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడానికి మరియు స్థిరమైన పరిష్కారాలకు మద్దతు ఇవ్వడానికి మహారాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉత్తరప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి అరవింద్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్ కు తగిన విద్యుత్ పంపిణి వ్యవస్థను నిర్మించాలంటే పెద్ద మొత్తంలో పెట్టుబడులు అవసరమని ఇందుకు తక్కువ వడ్డీరేట్లతో ఋణం అవసరమని పేర్కొన్నారు. అధిక ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని, బొగ్గ కేటాయింపులను ఆచరణాత్మక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. విజయానంద్ మాట్లాడుతూ విద్యుత్ రంగానికి అవసరమైన ఆర్థిక స్థిరత్వం కోసం వ్యయాధారిత టారిఫ్ విధానం అనివార్యమని స్పష్టం చేశారు. అదే విధంగా ఆర్థిక భారం తగ్గించేందుకు డిస్కంలు చేసిన అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఎంపీపీసీఎల్ (మధ్యప్రదేశ్) ఎండీ శ్రీ అవినాష్ లావానియా, ఏఐడీఏ (ఆల్ ఇండియా డిస్కమ్స్ అసోషియేషన్) మరియు మాజీ ఇంధన శాఖ కార్యదర్శి, భారత ప్రభుత్వం డీజీ శ్రీ అలోక్ కుమార్, కేంద్ర ఇంధన శాఖ సంచాలకులు శ్రీ ప్రణవ్ తయల్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ అలీ షా, ప్రైవేట్ కార్యదర్శి %వీశూ%, శ్రీ మహేశ్ జివాడే, జేఎస్, మినిస్ట్రీ ఆఫ్ పవర్ శ్రీ శశాంక్ మిశ్రా, ఏపీ ట్రాన్స్ కో జేఎండీ శ్రీమతి కీర్తి చేకూరి, ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ శ్రీ ఏకేవీ భాస్కర్, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఇతర ప్రతినిధులు, తదితరలు పాల్గొన్నారు.

# పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కలిసిన కలిసిన రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి



**ఏర్పేడు స్వర్ణ సాగరం:-**

మంగళవారం పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ని స్వగృహములో మర్యాద పూ ర్వకంగా కలిసి శ్రీకాళహస్తి వస్త్రంతో సత్కరించి ఏకాం తంగా వారితో రాజ కీయ విషయాల ప్రస్తుత పరిస్థితులు గురించి చర్చించిన రాష్ట్ర పార్టీ అధికారం ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి.

# వొకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ కు లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు

**దొరవారిసత్రం ప్రతినిధి (గోపాల్):-**



నేషనల్ హూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ వారు కర్నూలు బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యస్.నాగస్వామి నాయక్ సేవా రంగం లో అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవా ర్డును ప్రదానం చేశారు. మంగళవారం నాడు యస్. ఏ.పి.క్యాంప్ లోని సి.ఆర్.ఆర్. యమ్.ఉన్నత పాఠశాలలో ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ రాయపాటి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రిన్సిపల్ లయన్ డాక్టర్ యస్ నాగస్వామి అందుకున్నారు.అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రెడ్డి,డి.యస్.పి. మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది ప్రిన్సిపల్ ను అభినందించారు.



# జీవితంలో యాక్టర్‌వి కాలేవన్నారు


నేను జాతకాలను ఎక్కువగా నమ్మను కానీ అందరిలాగే మా అమ్మానాన్నలు కూడా వీటిని నమ్ముతారు. ఇండస్ట్రీలోకి రాకముందు నా జాతకం చూపిస్తే జీవితంలో నేను యాక్టర్‌ని అవ్వనని చెప్పారు. కానీ నేను అవన్నీ పట్టించుకోలేదు. నా మీద నమ్మకంతో ఇండస్ట్రీలోకి వచ్చాను. జాతకాలను కాకుండా చేసే పని మీద నమ్మకం పెట్టుకున్నాను. ఇప్పటికీ అదే ఫాలో అవుతాను' అన్నారు హీరో ప్రియదర్శి. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'సారంగపాణి జాతకం'. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ చిత్రం రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రియదర్శి మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు.. 'సారంగపాణి జాతకం' సినిమా గతేడాది చివర్లో రావాల్సింది. కానీ కాస్త ఆలస్యంగా ఇప్పుడు ఏప్రిల్ 25న వస్తున్నాం. కోర్ట్ లాంటి హిట్ తరువాత మళ్లీ వెంటనే 'సారంగపాణి జాతకం' అని వస్తుండటం ఆనందంగా ఉంది. 'సారంగపాణి జాతకం' చిత్రంలో చూపించినట్టుగా కాదు కానీ.. నేను కొంత వరకు జాతకాలు నమ్ముతాను. ఇండస్ట్రీలో ఏదీ మన కంట్రోల్‌లో ఉండదు. మంచి సినిమాను చేయాలని ప్రయత్నిస్తాం. ఫలితం మన చేతుల్లో ఉండదు. ఈ మూవీని ఎప్పుడో రిలీజ్ చేద్దామని అనుకున్నాం. కానీ బిజినెస్ పరంగా, థియేటర్ల పరంగా అన్నీ లెక్కేసుకుని ఇప్పుడు ఏప్రిల్ 25న వస్తున్నాం.ఒకరి నమ్మకాల్ని ఇంకొకరి మీద రుద్దితే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో ఈ సినిమాలో చూపించాం. కామన్ మేన్ పాత్రల్ని పోషిస్తే ఎక్కువ మందికి రీచ్ అవుతుందని నా నమ్మకం. 'మల్లేశం' అయినా, 'సారంగపాణి' అయినా మన చుట్టు పక్కనే చూస్తాం. వారి జర్నీ చాలా పెయిన్ ఫుల్‌గా ఉంటుంది. 'మల్లేశం, బలగం, కోర్ట్, సారంగపాణి' ఇలా అన్నీ కూడా మన చుట్టూనే చూస్తుంటాం. ఇందులో జాతకాల్ని నమ్మే ఓ కుర్రాడి పాత్రను పోషించాను. ప్రస్తుతం నవ్వించడం అనేది చాలా కష్టమైన పని. ఇంద్రగంటి కామెడీ టైమింగ్ చాలా బాగుంటుంది. ఇలాంటి ఓ పాత్రను ఇంత వరకు నేను చేయలేదనిపిస్తోంది. ఇది చాలా కొత్తగా ఉండబోతోంది.



## వచ్చే జన్మలో ప్రభాస్‌కి తల్లి కావాలని ఉంది.. నటి కామెంట్స్ వైరల్

బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా మారిన ప్రభాస్ ఆ తర్వాత సలార్, కల్కి వంటి సూపర్ హిట్ చిత్రాలతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు ది రాజా సాబ్ అనే చిత్రం చేస్తున్నారు. ఈ మూవీలో సీనియర్ నటి జరీనా వహాబ్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జరీనా.. ప్రభాస్ పనితీరు, ఆయన నడవడికపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ ఎంతో మంచి వ్యక్తి అని, సెట్ లో అందరితో చాలా ఫ్రెండ్లీగా ఉంటాడంటూ చెప్పుకొచ్చింది. అంతేకాక వచ్చే జన్మలో ప్రభాస్‌కి తల్లి కావాలనే కోరిక నాకు ఉందని తెలియజేసింది. జరీనా వహాబ్ కు ప్రస్తుతం సూరజ్ పంచోలి అనే కుమారుడు ఉన్నాడు. అతను కూడా బాలీవుడ్ నటుడు. అయితే తనకు మరో జన్మ ఉంటే మాత్రం ఆ జన్మలో సూరజ్ తో పాటు ప్రభాస్ కూడా కొడుకుగా కావాలని ఆమె కోరుకుంటుంది. ప్రభాస్ చాలా అందమైన వ్యక్తి మాత్రమే కాదు ఆయన మనసు వెన్న అంటూ కూడా జరీనా చెప్పడం విశేషం. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ది రాజా సాబ్ చిత్రంలో ప్రభాస్– జరీనా తల్లి కొడుకులుగా కనిపిస్తారు. ఇక ఇదిలా ఉంటే సెట్‌లో ప్రభాస్ ఎలా ఉంటాడో తెలియజేస్తూ జరీనా ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ అయిన కూడా, షూటింగ్ చేసే సన్నివేశం లేనప్పుడు కూడా ప్రభాస్ సెట్‌లో ఉండటానికి ఎక్కువ ఇష్టపడతాడని జరీనా వహాబ్ తెలిపింది. విరామ సమయంలో కూడా ప్రభాస్ వానిటీ వ్యాన్ వద్దకు వెళ్లరని, సెట్ లోనే చుట్టూ తిరుగుతూ తోటి నటులతో సరదాగా ఉంటారని చెప్పుకొచ్చింది జరీనా. ఇక సెట్‌లో అందరిని డార్లింగ్ అని పిలుస్తూ, ఎవరికైన ఆకలిగా ఉంటే వెంటనే ఇంటి నుండి ఫుడ్ తెప్పించి స్వయంగా ఆయనే వడ్డిస్తారని కూడా తెలియజేసింది. ప్రభాస్ మంచి భోజన ప్రియుడు అని కూడా జరీనా పేర్కొంది. ఇక మారుతి దర్శకత్వం వహించిన 'ది రాజా సాబ్'లో ప్రభాస్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. ఈ చిత్రం 2025 మే నెలలో విడుదల కానుంది.

## కీరవాణి నుండి చాలా నేర్చుకోవచ్చు.. తెలుసుకోకుండా తప్పుగా మాట్లాడవద్దు అన్న సింగర్



సింగర్ ప్రవస్తి రీసెంట్‌గా సునీత, చంద్రబోస్‌లతోపాటు కీరవాణిపై సంచలన ఆరోపణలు చేయడం మనం చూశాం. ముఖ్యంగా కీరవాణిపై కూడా పలు ఆరోపణలు చేయడంతో వివాదం మరింత ముదిరింది. కొన్ని టీవీ ఛానెల్స్ అయితే ప్రవస్తిని పిలిచి మరీ డిబేట్స్ పెడుతున్నారు. ఈ క్రమంలో తాజాగా మరో లేడీ సింగర్ హారికా నారాయణ్ స్పందిస్తూ.. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణిపై ప్రశంసలు కురిపించింది..ఓ టీవీ ఛానెల్‌లో తన వీడియో చూపించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. కీరవాణి ఎలాంటి వారో తెలియజేసింది. హారిక నారాయణ తన ఇన్‌స్టాలో వీడియో పోస్ట్ చేయగా, ఇందులో తాను మాట్లాడుతూ.. నేను ప్రైవేట్ సాంగ్(వీక్షణ)ని ప్రమోట్ చేసుకుంటూ వీడియో పెట్టాను. దాన్ని టీవీలో చూపించి వ్యంగ్యంగా మాట్లాడటం అస్సలు నచ్చలేదు. వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు ఎలా చూపిస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది హారికా.అయితే వీక్షణ అనే తన ప్రైవేట్ సాంగ్‌ని లెజెండ్ కీరవాణి చేతుల మీదుగా ఆయన ఆశీస్సులతో విడుదల చేయడం జరిగిందని, దీన్ని రీల్ కింద పోస్ట్ చేసినట్టు చెప్పుకొచ్చింది హారికా నారాయణ్. అయితే ఒక టీవీ ఛానెల్‌లో తన వీడియోని రాంగ్ కాంటెక్స్ట్ లో వినియోగించి దానిపై జడ్జ్ మెంట్ పాస్ చేయడం నాకు ఏ మాత్రం నచ్చలేదు. ఒక లెజెండరీ పర్సన్ ఒక చిన్న మ్యూజిక్ వీడియోని సపోర్ట్ చేయడం చాలా గొప్ప విషయం. ఆయన కొత్త వారిని ఎలా ఎంకరేజ్ చేస్తారనేదానికి ఉదాహరణగా చెప్పొచ్చు ఆ వీడియోలో కీరవాణిగారి ముందు నేను నిలుచోవడానికి కారణం ఆయన్ని తాను గురువులా భావించి ఇచ్చిన మర్యాద. కీరవాణి దగ్గర పనిచేసే ఏ సింగర్‌నైనా, ఏ మ్యూజీషియన్ ని అయినా అడగొచ్చు ఆయన ఎలాంటి వారు అనేది, ఆయన వ్యాల్యూస్ ఎలాంటివో, సాటి మనిషికి ఆయన ఇచ్చే రెస్పెక్ట్ ఎలా ఉంటుందో అని. మ్యూజిక్ మాత్రమే కాదు విలువలు, జీవితానికి సంబంధించి ఆయన వద్ద నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. ఇది పూర్తిగా నా ఫీలింగ్. అలాంటి వ్యక్తి గురించి నిజం తెలుసుకోకుండా రాంగ్‌గా చెప్పడం నచ్చలేదు, అగౌరవంగా అనిపించింది. ఈ నెగటివిటీని ఇకపై ఆపేస్తారని భావిస్తున్నా అంటూ హారికా నారాయణ్ స్పష్టం చేసింది.



## అందుకే సినిమాలకు దూరం అయ్యాను : రంభ

ముప్పై ఏళ్ళ క్రితం 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది స్టార్ హీరోయిన్ రంభ. ఫస్ట్ మూవీనే సూపర్ హిట్ కావడంతో రంభకు తిరుగులేని క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత సూపర్ కృష్ణ, చిరంజీవి, సల్మాన్ ఖాన్, రజనీకాంత్, విజయ్, తదితర అగ్ర నటులతో నటించింది ఈ భామ. అయితే కొన్నేళ్లుగా సినీ రంగానికి దూరంగా ఉంటున్న ఆమె తాజాగా రీఎంట్రీకి సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. తాజాగా తాను సినిమాలకు ఎందుకు దూరం అయ్యాను అనే విషయాన్ని పంచుకుంది. పెళ్లి తర్వాత కెనడాలో సెటిల్ అయ్యానని తెలిపిన రంభ, తల్లిగా పిల్లల బాధ్యతల కారణంగా సినిమాలకు దూరమైనట్లు చెప్పారు. తనకు 14, 10 ఏళ్ల వయసు ఉన్న ఇద్దరు కుమార్తెలతో పాటు 6 ఏళ్ల కుమారుడు ఉన్నారని తెలిపింది. ప్రస్తుతం వారు తమ పనులు తాము చేసుకునే స్థితిలో ఉన్నారని వెల్లడించారు. సినిమాలపై తనకున్న ఆసక్తి గురించి తన భర్తకు తెలుసని, అందుకే మళ్లీ నటించాలన్న తన నిర్ణయాన్ని ఆయన సమర్థించారని రంభ తెలిపారు. ఇటీవల ఓ డ్యాన్స్ షోకు జడ్జిగా వ్యవహరించినట్లు చెప్పిన ఆమె, తొలుత భయపడినప్పటికీ, ఆ షో విజయవంతంగా సాగిందని, ప్రేక్షకుల చప్పట్లు తనలో ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు. మళ్లీ నటనలోకి రావడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన రంభ, తనతో కలిసి నటించిన చాలా మంది సహ నటులు ఇంకా ఇండస్ట్రీలో కొనసాగుతున్నారని, వారి సహకారం తనకు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన వద్ద కొన్ని సినీ ఆఫర్లు ఉన్నాయని, త్వరలోనే తాను నటించబోయే చిత్రం గురించి వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. రంభ రీ ఎంట్రీ గురించి ఇటీవల తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను మాట్లాడుతూ.. రంభ మళ్లీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. రంభ ఆర్థికంగా ప్రస్తుతం స్థిరంగా ఉన్నారు.



## రామ్ చరణ్ ఆతిథ్యానికి ఫిదా అయిన హృతిక్ రోషన్ మాజీ భార్య

బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. తన డ్యాన్స్‌తో ఎంతో మంది మనసులని దోచుకున్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో కలిసి వార్ 2 అనే చిత్రం చేస్తున్నాడు. అయితే హృతిక్ కెరీర్ పరంగా దూసుకుపోతూనే ఆయన పర్సనల్ లైఫ్ మాత్రం కాస్త డిస్టర్బ్ అయింది. తన భార్యతో వచ్చిన మనస్పర్థల వలన విడాకులు తీసుకున్నాడు. ఇక హృతిక్ నుండి విడిపోయిన తర్వాత మాజీ భార్య సుసానే ఖాన్ హైదరాబాద్‌తో అనుబంధం కొనసాగిస్తుండడం ఆసక్తికరంగా మారింది. సుసానే ..షారూఖ్ భార్య గౌరీఖాన్ తో కలిసి పలు వ్యాపారాలలో భాగస్వామిగా ఉంది. ఇప్పుడు వారు తమ వ్యాపారాన్ని హైదరాబాద్‌కి విస్తరించాలని అనుకుంటున్నారు. హైదరాబాద్ లో మొట్టమొదటి చార్ కోల్ స్టోర్ ని సుసానే ప్రారంభించారు. ఈ స్టోర్ లాంచ్ కి ముఖ్య అతిథిగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హాజరయ్యాడు. అంతేకాదు సుసానే, ఆమె సోదరుడు జాయేద్ ఖాన్ లకు తన ఇంట్లో ఆతిథ్యం కూడా ఇచ్చాడు. దీనికి ఉబ్బితబ్బిబ్బయిన సుసానే, జాయేద్ అతడి ప్రేమ ఆదరాభిమానాలకు పరవశించి రామ్ చరణ్‌పై ప్రశంసల జల్లు కురిపించారు.

# నెగిటివ్ రివ్యూలు ఇచ్చేవారిని మనం ఆపలేం : నాని



ఈ మధ్య విడుదలయిన తెలుగు సినిమాలకు మొదటిరోజు నుంచే నెగిటివ్ రివ్యూలు వస్తున్న విషయం తెలిసిందే. గతవారం విడుదలైన అర్జున్ సన్నాఫ్ వైజయంతీతో పాటు ఇటీవల విడుదలైన మ్యాడ్ స్క్వేర్ చిత్రాలకు పలు వెబ్‌సెట్స్ సినిమా బాగలేదని నెగిటివ్ రివ్యూలు ఇచ్చాయి. అయితే దీనిపై చిత్రబృందం ఆగ్రహం వ్యక్తం చేసింది. సినిమా బాగున్న కూడా కొన్ని వెబ్‌సైట్‌లు కావాలని నెగిటివ్ ప్రచారం చేస్తున్నాయని.. టాలీవుడ్‌లో రివ్యూలు బ్యాన్ చేయాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. తాజాగా ఇదే విషయంపై కథనాయకుడు నాని స్పందించాడు. నేచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మేకర్స్ ప్రమోషన్స్‌లో షురూ చేశారు. ఇందులో భాగంగానే వరుసగా ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నాడు నాని. తాజాగా ఒక ఇంటర్వ్యూలో నానిని.. సినిమా విడుదల కాగానే రివ్యూలు ఎందుకు అని ఈ మధ్య అంటున్నారు. దీనిపై మీ స్పందన ఏంటి అని అడుగగా.. నాని మాట్లాడుతూ.. సినిమాలకు రివ్యూలు ఇచ్చేవారు ఒకరోజు ఆగమని చిత్రయూనిట్‌లు చెబుతున్నాయి. వాళ్లు ఎందుకు ఆగుతారు. దీనిని ఒక్కరోజు లాగవచ్చు.. లేదా రెండు రోజులు లాగవచ్చు.. కానీ చెప్పాల్సింది మాత్రం ఆపరు. ఇంతకుముందు అంటే సోషల్ మీడియా లాంటివి లేవు. కానీ ఇప్పుడు ఏం చేసిన తెలుస్తుంది. కానీ రివ్యూలు ఇచ్చేవాళ్లు కూడా.. నాకు నచ్చలేదని చెప్పకుండా.. ప్రజలకు నచ్చట్లే అని చెప్పడం కరెక్ట్ కాదు. అందుకు నాకు నచ్చలేదని చెప్పండి. మీరు చెప్పింది 10 రోజుల్లో జరిగితే అది డిజాస్టర్ అని డిక్లేర్ చేయండి.